Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 96 పేజీలు 8 వెల : 5 మంగళవారం 07 అక్టోబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు

నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు

మండలాల వారిగా విలేకరులు కావలెను



ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు 6కోట్లు ఖర్చు

అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ వెల్లడి




# పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులు

**స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులే**

**ఆ కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు**

**స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలోచంద్రబాబు**

విజయవాడ: స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రతకు నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులని ఆయన తెలిపారు. స్వచ్ఛతను గాంధీజీ దైవంతో పోల్చారని గుర్తు చేశారు. పారిశుద్ధ్య కార్మికుల్ని ఎప్పుడూ చిన్నచూపు చూడొద్దని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు, స్వచ్ఛ ఆరోగ్యం లేదని చంద్రబాబు నొక్కిచెప్పారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ స్వచ్ఛతను పాటించడంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు అవార్డులు ప్రదానం చేశారు చంద్రబాబు. 69 రాష్ట్రస్థాయి, 1,257 జిల్లాస్థాయి విజేతలకు అవార్డులు అందించారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, పరిశ్రమలు, స్కూళ్లు, ఆస్పత్రులు, స్వచ్ఛాంధ్ర సంస్థలు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు అవార్డులు ఇచ్చారు. మొత్తంగా 21 కేటగిరిల్లో స్వచ్ఛతా అవార్డులను ప్రభుత్వం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.. పరిశుభ్రంగా ఉంటే మనం ఆ పరిసర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండదని చంద్రబాబు పేర్కొన్నారు. కానీ కార్మికులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని చెప్పారు. అందుకే వారంటే తనకు చాలా గౌరవమని స్పష్టం చేశారు. అనంతరం చంద్రబాబు వారికి చేతులెత్తి నమస్కారం చేశారు. మొదటిసారి తాను ముఖ్యమంత్రి అయినప్పుడు పచ్చదనం పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. స్వచ్ఛభారత్ ఏ విధంగా ఉండాలనే దానిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కమిటీ ఏర్పాటు చేశారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. కంగ్రాట్స్ నారాయణ అంటూ సభాముఖంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో పేరుకుపోయిన 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఏడాదిలోనే మొత్తం క్లీన్ చేసినందుకు మంత్రి నారాయణకు, మున్సిపల్ శాఖకు అభినందనలంటూ వ్యాఖ్యానించారు. గతేడాది అక్టోబర్ 2కు రాష్ట్రంలో 85 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ పేరుకుపోయి ఉందని గుర్తుచేశారు. ఏం చేస్తారో తెలియదు.. కానీ వచ్చే అక్టోబర్ 2కు మాత్రం చెత్త పూర్తిగా ఎత్తేయాల్సిందే.. ఎలా ఊడుస్తారో ఊడ్చుకోమన్నానని చెప్పినట్లు చంద్రబాబు గుర్తుచేశారు. దృఢ సంకల్పంతో పనిచేసిన నారాయణకు అభినందనలు అంటూ.. ప్రశంసలు కురిపించారు. ఈ అక్టోబర్ 2 కంటే 15 రోజుల ముందుగానే మంత్రి నారాయణ ఆధ్వర్యంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ చెత్తను విజయవంతంగా తొలగించారని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, కొలుసు పార్థసారథి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, పీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య, పలువురు ఉన్నతాధికారులు, తదితరులు హాజరయ్యారు.



## మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ

**వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం**

**ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ తీర్పులు చారిత్రాత్మకం**

**చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్ కళ్యాణ్**

2లో..



## కురుపాం గిరిజన పాఠశాలను పరిశీలించిన మంత్రి

**బాలికల అస్వస్థతపై నివేదిక ఇవ్వాలని అచ్చన్న ఆదేశం**

కురుపాం: పార్వతీపురం మన్యం జిల్లాలో ఇన్‌ఛార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. కురుపాం గిరిజన పాఠశాలను సందర్శించారు. విద్యార్థినుల అస్వస్థతకు గల కారణాలను తెలుసుకున్నారు. ఈ ఘటనపై వైద్య, గిరిజన, సంక్షేమ శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేపట్టారు. బాలికల అస్వస్థతకు సంబంధించి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ ఘటనను సీఎం పర్యవేక్షిస్తున్నారని.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విశాఖపట్నం కేజీహెచ్, పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.



2లో..

## ఎంఐఎం మాకు ఫ్రెండ్లీ పార్టీ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తాం

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



2లో..

## రాయదుర్గంలో ఎకరా 177కోట్లు

వేలంలో అత్యధిక ధరకు అమ్మకం

# రూ.9000 కోట్లు

## భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం

**పరిశ్రమలు పెట్టే వారికి అన్నరకాల మద్దతు**

**హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం**

**సిఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ**

హైదరాబాద్ లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు.



2లో..



2లో..

## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ... కటింగ్ మాస్టర్

**రిబ్బన్ కట్ చేయడం లేదంటే...పథకాలు కట్ చేయడం**

**మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఎలా తరలిస్తారు**

**సిఎం రేవంత్‌పై ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**




2లో..

# మోగిన బీహార్ ఎన్నికల నగారా

- రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ
- నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు
- నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు
- 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు
- ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు
- ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు
- అందులో 3.92 కోట్ల పురుషులు,
- 3.50 కోట్ల మహిళా ఓటర్లు
- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే పక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల పక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు.

## మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ



బెంగళూరు: సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భగా పవన్ మాట్లాడుతూ...పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పు కొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల

భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి పవన్ కల్యాణ్ ఈ సమస్య పరిష్కరించాలని కోరారు .న్యాయరంగంలో గోపాలగౌడ గొప్ప వ్యక్తి.. ఆయన పుట్టినరోజు వేడుకలకు రావటం సంతోషాన్ని ఇచ్చింది. కర్ణాటకలో చాలా తెలుగు కుటుంబాలు నివశిస్తున్నాయి. సంస్కృతి –సంప్రదాయాల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య సంబంధం ఉంది. ఏనుగుల గుంపులని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగులని కర్ణాటక ఇచ్చింది. ఏపీలో పంటపొలాలు నాశనం కాకుండా కర్ణాటక ప్రభుత్వం సహకరించింది. శ్రీశైలం దేవస్థానానికి వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాల విషయంలో సానుకూలంగా ఉన్నాం' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.తన జన్మదిన వేడుకలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రావటం చాలా సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ వ్యాఖ్యానించారు. రైతులు, యువత, మహిళల అభ్యున్నతి గురించి పవన్ కల్యాణ్ నిరంతరం ఆలోచిస్తారని ప్రశంసించారు. సినిమాల్లోనే కాకుండా నిజజీవితంలో కూడా పవన్ కథానాయకుడేనని కొనియాడారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని తెలిపారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పవన్ కల్యాణ్ నీటి సమస్యని పరిష్కరించాలని కోరుతున్నానని గోపాలగౌడ పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు 6కోట్లు ఖర్చు

హైదరాబాద్: కేంద్ర ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల చేయడంతో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పరిధిలోని పొలిటికల్ అడ్వర్టయిజ్‌మెంట్లు తొలగిస్తున్నా మని చెప్పారు. నవంబర్ 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం మొత్తం 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దివంగత నేత మాగంటి గోపినాథ్ మృతితో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి నవంబర్ 11న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. జూబ్లీహిల్స్ బైపోల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ సీపీ సజ్జనార్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ.. ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు రూ.6 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. జూబ్లీహిల్స్?లో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉన్నారని.. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులతో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. 2025, నవంబర్ 14న యూసఫ్ గూడలోని కోట్ల విజయ్ భాస్కర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు పక్రియ చేపడతామని తెలిపారు. ఎన్నికకు సంబంధించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిపడా ఈవీఎంలు అందుబాటులో ఉన్నాయని.. ఫస్ట్ లెవెల్ ఈవీఎం చెకింగ్ కూడా పూర్తయిందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ తప్పకుండా పాటించాలని.. మీడియా కూడా ఎలాంటి ఫేక్ న్యూస్ టెలికాస్ట్ చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. అభ్యర్థులు తప్పకుండా తమపై ఉన్న కేసుల వివరాలను న్యూస్ పేపర్లు, న్యూస్ చానెల్స్‌లో పబ్లిష్ చేయాలని సూచించారు.

## ఎనికేపాడులో అగ్నిప్రమాదం

విజయవాడ విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో సోమవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఎనికేపాడులోని ఓ ప్రముఖ కంపెనీకి సంబంధించిన ఎలక్ట్రానిక్ పరికరాలు నిల్వచేసే గోదాంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మంటలు ఎగిసిపడితుండటంతో విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు అగ్నికి ఆహుతి అయినట్లు తెలుస్తోంది. భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ పక్కల ప్రాంతాలను పొగ కమ్మేసింది. పొగ ధాటికి స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. స్థానికులను ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి దూరంగా పంపించివేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. వెంటనే నిర్వాహకులు అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందటంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు ఫైర్ సిబ్బంది. ఈ అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.5 కోట్లకు పైగా ఆస్తినష్టం జరిగి ఉంటుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

## ఎంఐఎం మాకు ఫ్రెండ్లీ పార్టీ



హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం పార్టీ కాంగ్రెస్‌కు ఫ్రెండ్లీ పార్టీ అని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎం తమకు పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. జూబ్లీహిల్స్‌లో విజయం తమదే అని పీసీసీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఈరోజు షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 11న ఉప ఎన్నిక పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనున్నట్లు ఈసీ వెల్లడించింది. మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే. 'రెండు మూడు రోజుల్లో జూబ్లీహిల్స్ అభ్యర్థి పేరు ఖరారవుతుంది. అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితులను బట్టి మిత్రపక్షాలకు టికెట్లు ఇస్తాం. సీపీఎం, సీపీఐ, జనసమితి అభ్యర్థులకు టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది. డిసెంబర్ నెలాఖరు వరకు కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తాం. బీసీ రిజర్వేషన్‌పై మేం పడే తపన ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుంది. అక్టోబర్ నెలాఖరులో కామారెడ్డి సభ ఉంటుంది' అని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ చెప్పారు.

## రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం

హైదరాబాద్: తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది. రూ.9 వేల కోట్లతో ఎ÷–లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థను సీఎం అభినందించారు.ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్శిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు. తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలిలిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్షరింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎలిలిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలిలిల్లీ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎంతో పాటు ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలిలిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ



ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలిలిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎలిలిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎలిలిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా దయాబెటిస్, ఓబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది.

ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలిలిల్లీ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయి.హైదరాబాద్ లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.

## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...కటింగ్ మాస్టర్

హైదరాబాద్: రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సిఎం తీరుపై ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్.. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరంకి నీళ్లు ఎలా తీసుకువెళ్తున్నాడని ప్రశ్నించారు. కేసీఆర్ చెమటోడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని,

మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళ్తున్నారా? అని మండిపడ్డారు. తలకిందులుగా తపస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ఇక ప్రజలు నమ్మరు అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు హరీష్ రావు సవాల్ విసిరారు. వడ్లకో నీతి, గోధుమలకో నీతా అని అడిగే దమ్ముందా? బీజేపీ ఎంపీలకు అని అడిగారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని.. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు, పూరా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చు.



ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుంది. సీఎం రేవంత్ కేరళ, కర్ణాటక, ఢిల్లీ తిరగడానికి సరిపోతుంది. రాష్ట్రంలో ఆర్‌ఆర్ టాక్స్ నడుస్తుంది. పోలీసులు మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే పింక్ బుక్కులో రాసుకుంటాం. మా ప్రభుత్వం వచ్చాక ఆ పోలీసుల పని పడతాం. కేసీఆర్ వచ్చాకే మార్కెట్ కమిటీల్లో బీసీలకు అవకాశం ఇచ్చాం' అని హరీష్ రావు చెప్పారు. 'సంగారెడ్డి జిల్లాలో లక్షా 20 ఎకరాల సాగు కోసం సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టు తెచ్చాడు కేసీఆర్. త్వరలో సంగమేశ్వర బసవెశ్వర ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం. కాంగ్రెస్ పోవాలి కేసీఆర్ రావాలి అని జనాలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రామిసరి నోట్, బాండ్ పేపర్లకు విలువ లేకుండా చేసింది. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక కొత్త పింఛన్లు ఇవ్వలేదు కానీ 2 లక్షల పింఛన్లు తీసేశారు.

రెండు నెలల పించన్ ఎగ్గొట్టారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి గ్రామంలో పంచాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓటు అడగటానికి వస్తే హామీలపై నిలదీయండి. కల్యాణ లక్ష్మి పథకంలో 8 లక్షల తులాల బంగారం కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. రేవంత్ ఎన్నికల ముందు రజిని కాంత్ తర్వాత గజిని కాంత్ లా అయ్యాడు. ఫ్యూచర్ సిటీలో రోడ్లు, మూసి సుందరికరణ కోసం నిధులు ఉంటాయి. ప్రజలకు ఇచ్చే పథకాల కోసం మాత్రం నిధులు ఉండవు. కేసీఆర్ 33 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తే రేవంత్ 19 వేల కోట్ల రూపాయలే రుణమాఫీ చేశారు. రైతులకు యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ, చేతగాని ప్రభుత్వం ఈ కాంగ్రెస్. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో బీఆర్‌ఎస్ గెలవడం పక్కా' అని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## రాయదుర్గంలో ఎకరా 177కోట్లు వేలంలో అత్యధిక ధరకు అమ్మకం



హైదరాబాద్: టీజీఐఐసీ నిర్వహించిన వేలంలో రాయదుర్గంలోని భూమికి రికార్డు ధర లభించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికింది. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని టీజీఐఐసీ వేలం వేసింది. దీంట్లో పాల్గొన్న ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అత్యధిక ధరతో 7.6 ఎకరాల భూమిని సొంతం చేసుకుంది. ఎకరాకు రూ.177 కోట్ల చొప్పున మొత్తం రూ.1357 కోట్లకు చేజిక్కించుకుంది. మరోవైపు తెలంగాణ హౌజింగ్ బోర్డు ప్లాట్ల విక్రయాల్లో కూడా రికార్డు ధర నమోదైంది. కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌లో చదరపు గజం రూ.1.14 లక్షలు పలికింది.

## సుప్రీంతీర్పు శుభపరిణామం

### 42శాతం రిజర్వేషన్లకు ధోకా లేదు

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌కు కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నేతలు స్పందించారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందిస్తూ.. సుప్రీం తీర్పు శుభ పరిణామమన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని తెలిపారు. 8వ తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని వర్గాలు సహకరించాలని మహేష్ గౌడ్ కోరారు.

సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగాల మహేష్ అన్నారు. బీసీ బిడ్డలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇస్తే కొందరు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధిగా ఉందన్నారు. బీజేపీ బీఆర్‌ఎస్‌లు చేస్తున్న కుట్రలను బీసీలు అర్థం చేసుకోవాలని అన్నారు. బీసీ బిడ్డల నోటి దగ్గర ముద్దను లాక్కోవద్దని హితవు పలికారు. బీఆర్‌ఎస్ నేతలు కుల సంఘ నాయకుని ముద్ర వేసుకుని కోర్టుకు వెళ్తున్నారని తెలిపారు.

## మోగిన బీహార్ ఎన్నికల నగారా




న్యూఢిల్లీ: బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే పక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల పక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్ల జాబితాలో సవరణలకు ఇంకా అవకాశం ఉందని కూడా సీఈసీ తెలిపింది. నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా.. ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చని సూచించింది. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని,ఈసారి ఎన్నికల పక్రియ మరింత సులభతరం చేస్తున్నామని సీఈసీ వెల్లడించింది. బిహార్ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందని సీఈసీ స్పష్టం చేసింది. బీహార్ మొదటి విడత ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 10న వస్తుంది. నామినేషన్ల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 17. నామినేషన్ ఉపసంహరణ గడువు అక్టోబర్ 20తో ముగుస్తుంది. నవంబర్ 6 తేదీన మొదటి విడత ఎన్నికలు జరుగుతాయి. ఇక, రెండో విడత ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 13న విడుదల చేస్తారు. నామినేషన్ల దరఖాస్తుకు అక్టోబర్ 20 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 23 వరకూ అవకాశం ఉంటుంది. తుది దశ ఎన్నికల పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. నవంబర్14న కౌంటింగ్ చేపట్టి అదేరోజు ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరే ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎలాంటి ఫిర్యాదుకైనా 1950 నెంబర్‌కు ఫోన్ చేసే అవకాశం ఉంటుందని, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. బిహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 సంస్కరణలు తీసుకొస్తున్నామని కూడా చెప్పింది. ఈ సంస్కరణలను భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా అమలుచేస్తామంది. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 14 లక్షల మంది కొత్త ఓటర్లని సీఈసీ చెప్పింది. ఇక నుంచి ఇ÷ఎఓలపై అభ్యర్థుల కలర్ ఫొటోలు ఉంటాయని ఎన్నికల సంథం తెలిపింది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

# ఒసాము సుజుకీకి పద్మ విభూషణ్.. పారిశ్రామిక దిగ్గజాలకు పద్మ అవార్డులు

కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో 10 మంది పారిశ్రామిక దిగ్గజాలు ఉన్నారు. వీరిలో అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజం ఒసాము సుజుకీకి పద్మ విభూషణ్ ప్రకటించారు. పది మందిలో అరుంధతీ భట్టాచార్య, పవన్ గోయెంకా, ఓంకార్ సింగ్ పహ్వా వంటి ప్రముఖులు ఉన్నారు. ఆ వివరాలు తెలుసుకుందాం.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో 10 మంది వాణిజ్య, పరిశ్రమల విభాగానికి చెందిన దిగ్గజాలు ఉన్నారు. వీరిలో అంతర్జాతీయ దిగ్గజ పారిశ్రామికవేత్త, భారత్‌లో వాహన పరిశ్రమ శరవేగంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేసిన ఒసాము సుజుకీ (94) ఉన్నారు. మరణానంతరం ఆయనకు పద్మ విభూషణ్ ప్రకటించారు. జపాన్‌కు చెందిన వాహన సంస్థ సుజుకీ మోటార్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఆయన. భారత ప్రభుత్వంతో కలిసి మన దేశంలో మారుతీ సుజుకీ సంస్థను స్థాపించారు. ఇప్పుడు ఆ సంస్థ దేశంలోనే అగ్రగామి వాహన సంస్థగా ఎదిగింది. 1981 సమయంలో ఒసాము తీసుకున్న సాహసోపేత నిర్ణయమే ఈ సంస్థ ఆవిర్భావానికి కారణంగా చెబుతారు. 2007లో మారుతీ ఉద్యోగ్ లిమిటెడ్ సంస్థ నుంచి భారత ప్రభుత్వం వైదొలిగింది. దీంతో సుజుకీ మోటార్ మెజార్టీ వాటా దక్కించు కుంది. మారుతీ సుజుకీ ఇండియా పేరు మార్చి సేవలందిస్తున్నారు. గత శనివారం ప్రకటించిన పద్మ అవార్డుల్లో ఒసాము సుజుకీకి పద్మ విభూషణ్ ఇచ్చి సత్కరించింది కేంద్రం.



ఇక నల్లి సిల్క్స్ అధినేత కుప్పుస్వామి చెట్టికి పద్మ భూషణ్ ప్రకటించింది కేంద్రం. 1958 నుంచి నల్లి సిల్క్స్ కంపెనీని నిర్వహిస్తున్నారు. 2000లో తమిళనాడు ప్రభుత్వం నుంచి కలైమామణి, 2003లో కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీ పురస్కారాలతో సత్కరించాయి. ఆయన 1940లో కాంచీపురంలో పద్మశాలీ కుటుంబలో జన్మించారు. భారత పారిశ్రామిక రంగంలో తనదైన ముద్ర వేశారని చెప్పవచ్చు. ఇక పారిశ్రమక రంగంలో మరో వ్యక్తికి పద్మ భూషణ్ లభించింది. ఆయనే జైడస్ లైఫ్ సైన్సెస్ ఛైర్మన్ పంకజ్ పటేల్. ప్రస్తుతం ప్రపంచ 100 మంది ధనవంతుల్లో ఒకరిగా 24వ ర్యాంకులో కొనసాగుతున్నారు. విటమిన్ల తయారీ కోసం 1952లో ఆయన తండ్రి స్థాపించిన క్యాడిలా హెల్త్ కేర్‌లో 1976లో చేరి ప్రస్తుతం ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

పద్మ శ్రీ అందుకున్న వాణిజ్య దిగ్గజాల్లో అరుంధతీ భట్టాచార్య ఉన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 1977లో పీఓగా చేరి 2013లో ఆ బ్యాంకు ఛైర్ పర్సన్‌గానూ సేవలందించారు. ఎస్‌బీఐ తొలి మహిళా ఛైర్ పర్సన్‌గానూ రికార్డ్ సృష్టించారు. మరోవైపు.. పద్మ శ్రీ అందుకున్న పారిశ్రామిక దిగ్గజాల్లో పవన్ గోయెంకా ఉన్నారు. మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ ఎండీగా పదవీ విరమణ చేసిన ఆయన ప్రస్తుతం భారత్ స్పేస్ ప్రోగ్రామ్ ఇన్‌స్పేస్ ఛైర్మన్‌గా ఉన్నారు. పద్మ శ్రీ అవార్డు అందుకున్న మిగిలిన వారిలో ఓంకార్ సింగ్ పాహ్వా (అవాన్ సైకిల్స్), ప్రశాంత్ ప్రకాస్ (యాక్సెల్ పార్ట్నర్స్), ఆర్జీ చంద్రమోగన్ (హాట్సన్ ఆగ్రో ప్రొడక్ట్స్), సాలీ హెల్కర్ (రేష్వా సొసైటీ), సజ్జన్ భజంకా (సెంచరీ ప్లైబోర్డ్స్)

# జీసీసీ విస్తరణ.. 1800 కొత్త ఉద్యోగాలు!




భాగ్యనగరానికి పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరువతో పెట్టుబడులు వచ్చేలా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో స్విట్జర్లాండుకు చెందిన అతిపెద్ద ఆర్థిక సేవల సంస్థ హైదరాబాద్‌లో తమ వ్యాపార విస్తరణ చేపడుతోంది. భారీగా పెట్టుబడులు పెడుతోంది. హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తుండడం, అన్ని రకాల మౌలిక వసతులు, మానవ వనరులు అందుబాటులో ఉన్న క్రమంలో ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద సంస్థలు మొగ్గు చూపుతున్నాయి. ఇటీవలే దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణ ప్రభుత్వం లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకున్న సంగతి తెలిసింది. ఇప్పుడు మరో సంస్థ భారీగా పెట్టుబడులు పెడుతోంది. అదే స్విట్జర్లాండుకు చెందిన అతిపెద్ద ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ యూబీఎస్. ఈ సంస్థ హైదరాబాద్‌లో తమ వ్యాపార విస్తరణ చేపడతామని ప్రకటించింది. హైదరాబాద్‌లోని తమ జీసీసీ (గ్లోబల్ కేపబులిటీ సెంటర్) విస్తరిస్తామని యూబీఎస్ ఇండియా ఛైర్మన్ హరాల్డ్ ఎగ్గర్ వెల్లడించారు. జూరిచ్‌లో కాన్ఫెడరేషన్ సూస్సీ అండ్ స్విట్జర్లాండ్ ఇన్నోవేషన్ ప్రత్యేకంగా ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్నర్‌షిప్ అగ్రిమెంట్ పెట్టుబడుల సదస్సు నిర్వహించింది. ఇందులో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రితో సమావేశమైనట్లు యూబీఎస్ ఇండియా ఛైర్మన్ తెలిపింది. ఈ క్రమంలోనే ఒప్పందం కుదిరినట్లు చెప్పారు. దీని ప్రకారం వచ్చే రెండేళ్లలో హైదరాబాద్ జీసీసీ విస్తరిస్తామని తెలిపారు. దీని ద్వారా కొత్తగా 1800 మందికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఫైనాన్స్ సహా ఇతర కీలకమైన విభాగాల్లో యూబీఎస్ నిర్వహిస్తున్న కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు ఈ జీసీసీ కేంద్రాన్ని విస్తరిస్తున్నట్లు హరాల్డ్ ఎగ్గర్ తెలిపారు. నైపుణ్యవంతులైన మానవ వనరుల లభ్యత, ఇతర సానుకూలతలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

మరోవైపు.. భారత్‌లో ఇప్పటి వరకు ఏర్పాటైన జీసీసీల్లో 11 శాతం హైదరాబాద్‌లోనే ఉండడం విశేషం. భవిష్యత్తులో మరెన్నో జీసీసీ కేంద్రాలను హైదరాబాద్ ఆకర్షిస్తుందని ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. అందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని చెప్పారు. హైదరాబాద్‌లో మొత్తం 40 ఎకరాల్లో కొత్త డేటా కేంద్రం నెలకొల్పుతామని కంట్రోల్ ఎస్ కంపెనీ ఛైర్మన్ శ్రీధర్ పిన్నపు రెడ్డి ఇటీవలే తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న చందనవెల్లి ఇండస్ట్రీయల్ పార్కులో ఈ డేటా కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ డేటా కేంద్రం సామర్థ్యం 600 మెగావాట్లు ఉంటుందన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్న డేటా సెంటర్ల సామర్థ్యం 52 మెగావాట్లేనని, తమ కొత్త సెంటర్ అమలులోకి వస్తే ఒక్కసారిగా సామర్థ్యం పెరుగుతుందన్నారు. అతి పెద్ద డేటా కేంద్రం అందుబాటులోకి వచ్చినట్లయితే హైదరాబాద్ ఐటీ రంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదునిక శీతలీకరణ వ్యవస్థలతో పర్యావరణ హితంగా ఈ కొత్త డేటా కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# ఉద్యోగులకు స్విగ్గీ మరో జాక్‌పాట్..

ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ మరోసారి తమ ఉద్యోగులకు జాక్‌పాట్ ప్రకటించింది. దీంతో పదుల సంఖ్యలో ఉద్యోగులకు కోట్లలో ప్రయోజనం చేకూరనుంది. మరోసారి ఎంప్లాయీస్ స్టాక్ ఆప్షన్ ప్లాన్ ఇస్తోంది. గతేడాది నవంబర్‌లోనే ఈఎస్‌ఓపీఎస్ ఇవ్వగా మరోసారి రూ.1171 కోట్లు విలువైన షేర్లు ఇస్తోంది. ఆ వివరాలు తెలుసుకుందాం.

దేశీయ దిగ్గజ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థల్లో ఒకటైన స్విగ్గీ తమ ఉద్యోగులకు మరోసారి జాక్‌పాట్ ప్రకటించింది. తమ ఈ మేరకు గత గురువారం జనవరి 25వ తేదీనే స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో ఈ వివరాలు వెల్లడించింది.

'స్విగ్గీ ఈఎస్‌ఓపీ ప్లాన్ 2015, స్విగ్గీ ఈఎస్‌ఓపీ ప్లాన్ 2021లో భాగంగా మరోసారి అర్హులైన ఉద్యోగులకు స్టాక్ ఆప్షన్స్ ఇచ్చేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. అర్హులైన వారికి మొత్తంగా 2,61,93,411 ఈక్విటీ షేర్లు కేటాయించనున్నాం' అని ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో వెల్లడించింది. దీంతో స్విగ్గీ పెయిడ్ అప్ షేర్ క్యాపిటల్ రూ.2.23




సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు షేర్లు కేటాయిస్తున్నట్లు తెలిపింది. ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ ద్వారా ఈ షేర్లు ఇస్తోంది. ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న వారితో పాటుగా అర్హులైన కొందరు ఉద్యోగులకు సైతం ఈఎస్‌ఓపీ కింద షేర్లు కేటాయిస్తున్నట్లు సమాచారం. దీంతో పదుల సంఖ్యలో ఉద్యోగులు ఒక్కసారిగా కోటీశ్వరులుగా మారిపోనున్నారు. ఆ వివరాలు తెలుసుకుందాం.

ఫుడ్ డెలివరీ మేజర్ స్విగ్గీ గతేడాది 2024, నవంబర్ నెలలోనే సుమారు 500 మంది అర్హులైన ఉద్యోగులకు ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ ద్వారా షేర్లు కేటాయించిన సంగతి తెలిసిందే. రెండు నెలల వ్యవధిలోనే మరోసారి ఈఎస్‌ఓపీ ప్రకటించింది. వివిధ ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ స్కీమ్స్ ద్వారా 2.61 కోట్ల షేర్లు కేటాయిస్తున్నట్లు స్విగ్గీ ప్రకటించింది. కోట్ల నుంచి రూ.2.26 కోట్లకు పెరుగుతుందని తెలిపింది. స్విగ్గీ మొత్తంగా మూడు ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్స్ తీసుకొచ్చింది. అందలో 2015, 2021, 2024 ఉన్నాయి. మొత్తంగా 230 మిలియన్ షేర్లను కేటాయిస్తోంది.

ఈ క్రమంలో స్విగ్గీ షేరు ధర గత శుక్రవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ముగిసే నాటికి రూ.448.85 వద్ద స్థిరపడింది. ఈ సారి ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ ద్వారా కేటాయిస్తున్న 2.61 కోట్ల షేర్లు ఇస్తుండగా వాటి మొత్తం విలువ రూ.1171 కోట్లుగా ఉంటుందని తెలిపింది. మరోవైపు.. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్త తరం కంపెనీల్లో చాలా వరకు ఈఎస్‌ఓపీ బైబ్యాక్స్ చేపట్టాయి. అందులో స్విగ్గీ, మీషో, పర్పుల్, అర్బణ్ కంపెనీ, వాట్ ఫిక్స్, పాకెట్ ఎఫ్ఎమ్, దెహాత్, మైగేట్ వంటివి ఉన్నాయి.

## గ్రీన్‌లాండ్ కోసం డెన్మార్క్ ప్రధానికి బెదిరింపులు

అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన కొన్ని రోజులకే డొనాల్డ్ ట్రంప్.. ఇతర దేశాలపై బల ప్రదర్శనకు దిగుతున్నారు. డెన్మార్క్‌ను సుంకాలతో శిక్షిస్తానని ట్రంప్ ఫోన్‌కాల్‌లో హెచ్చరించినట్లు ఆ కథనం పేర్కొన్నది. ఇటీవల వీరిద్దరి మధ్య 45 నిమిషాలపాటు సాగిన ఫోన్ కాల్ సంభాషణలో అధ్యక్షుడు ట్రంప్ తన అభిప్రాయాలను ఘాటైన స్వరంతో వినిపించారని సంబంధిత అధికారులు చెబుతు న్నారు. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ మాటల్ని డెన్మార్క్ ప్రధాని తోసిపుచ్చటంతో, ట్రంప్ మాటల ధోరణి వేరే విధంగా మారిందని, ఒక దశలో బెదిరింపులకు పాల్పడ్డారని ఆ అధికారులు పేర్కొన్నా రు. ఇద్దరి మధ్యా వాగ్వాదం కూడా చోటుచేసుకుందని, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నామని ట్రంప్ చెప్పినట్టు సమాచారం. అయితే దానిని అమ్మడంపై తమకు ఎలాంటి ఆసక్తి లేదని డెన్మార్క్ ప్రధాని సమాధానమిచ్చారట. ఫోన్‌కాల్‌లో ట్రంప్ సంభాషించిన తీరుకు తాము దిగ్భ్రాంతికి గురయ్యామని అధికారులు వెల్లడించారు. డెన్మార్క్ తిరస్కరణతో అమెరికా నుంచి ప్రతీకార చర్యలు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

## గ్యార్విహ్ షరీఫ్ ఉత్సవాల్లో మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 6:**





నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలం, మండ్లమ్ గ్రామంలో గ్యార్విహ్ షరీఫ్ ఆధ్యాత్మిక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి,ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారికి దర్గా కమిటీ గౌరవం మర్యాదలతో ఆహ్వానించి పూలమాలలతో సత్కరించారు. దర్గా కమిటీ వారు మాట్లాడుతూ,హాజరత్ గౌస్ ఉల్ ఆజం దస్తగీర్ రహ్మతుల్లాహి అలైహి ఆధ్యాత్మిక పాఠాలు 11 రోజుల పాటు నిర్వహించగా, ఈ రోజు ఆ ఉత్సవాలకు ముగింపు వేడుకలు సొంత మండెం గ్రామ పీఠాధిపతి సయ్యద్ కరీముల్లాహ్ ఖాద్రి ఆల్ ముజక్కరి నివాసంలో ప్రార్థనలతో, మరియు దువాతో నిర్వహించారు.అనంతరం ఈ రోజు హాజరయ్యిన అందరికి భక్త బృందానికి ప్రసాద భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి గోరె సాహెబ్ , ప్రముఖ అతిథులు, స్థానిక స్వామీ భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అలరింపజేశారు. గ్యార్విహ్ షరీఫ్ సందర్భంగా గ్రామమంతా భక్తి భావంతో నిండిపోయింది.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు పంపిణీ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్6:**







నందికొట్కూరు మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ స్వీపర్ వర్కర్ గా పనిచేస్తున్న బి ప్రభాకర్ కు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా చేతుల మీదుగా సోమవారం అవార్డు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, మరియు మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ.బి ప్రభాకర్ ను అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్క వారి వారి విధులలో ప్రతిభ కనబరిచి అందరూ ఉత్తమ వర్కర్లుగా గుర్తింపు పొందాలని అన్నారు.

# నా ఇన్‌స్టాగ్రామ్ హ్యాక్ అయింది..

ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన కనిపిస్తోంది. అయితే తాజాగా మోనాలిసా ఒక కొత్త వీడియోను రిలీజ్ చేసింది. తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ హ్యాక్ అయినట్లు ఆ వీడియోలో మోనాలిసా వెల్లడిం చింది. మరోవైపు.. మహా కుంభమేళాకు వచ్చిన భక్తులు.. తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టడంతో స్వగ్రామానికి వెళ్లిపోయిన మోనాలిసా.. తన ఇల్లుకు సంబంధించిన వీడియోను తాజాగా ట్విటర్‌లో షేర్ చేసింది. గత కొన్ని రోజులుగా ఓ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చూసినా.. ఏ మీడియాల్లో చూసినా మోనాలిసా భోస్లే ఫోటోలు, వీడియోలే వైరల్ అవుతున్నాయి. నెటిజన్లు ఆమె ఫోటోలు, వీడియోలను తెగ వైరల్ చేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ తీసిన వీడియో తెగ వైరల్ కాగా.. అందులో ఉన్న మోనాలిసా.. అందరి దృష్టిని ఆకర్షించింది. తేనెకళ్లు, డస్కీ స్కిన్, స్వచ్ఛమైన చిరునవ్వుతో యూత్‌ను మత్తెక్కిస్తోంది. దీంతో మహా కుంభమేళాకు వెళ్లిన భక్తులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, మీడియా ప్రతినిధులు.. మోనాలిసా వెంటపడుతున్నారు. ఈ క్రమంలోనే అక్కడికి వచ్చే వారి తాకిడి తట్టుకోలేక మోనాలిసా తండ్రి ఆమెను తమ స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు పంపించేశారు. ఈ క్రమంలోనే ఇటీవలె తన స్వస్థలానికి వెళ్లిన మోనాలిసా.. తన సోషల్ మీడియా అకౌంట్‌ను ఎవరో హ్యాక్ చేశారని తెలిపింది. తనను సపోర్ట్ చేస్తూ.. తనపై ప్రేమ చూపిస్తున్న వారందరికీ మోనాలిసా థ్యాంక్స్ చెప్పింది. ఈ క్రమంలోనే తన గ్రామం, తన ఇల్లు గురించి వివరించింది. తమ కుటుంబం నివసించే ఇల్లు ఎలా ఉందో అందులో చూపించింది. అది మా సొంత ఇల్లు అని.. ఆ గ్రామంలో 100 మందికి పైగా జనం ఉంటున్నారని పేర్కొంది. తాను మహా కుంభమేళాలో పూసల దండలు, రుద్రాక్షలు అమ్మడానికి ప్రయాగ్‌రాజ్ వెళ్లినట్లు చెప్పింది. అయితే తాను సోషల్ మీడియాలో ఓవర్‌నైట్‌లో వైరల్ అయి.. సెలబ్రిటీని కావడంతో అక్కడ దండలు అమ్మడం కుదరలేదని చెప్పింది. ఒకానొక దశలో తనను కాపాడటం కూడా తన కుటుంబ సభ్యులకు కష్టంగా మారిందని తెలిపింది. అదే సమయంలో ప్రస్తుతం తన ఇన్‌స్టాగ్రామ్ ఐడీని కూడా ఎవరో హ్యాక్ చేశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తన ఐడీని హ్యాక్ చేసిన తిరిగి ఇవ్వాలని.. తాను ఇన్‌స్టాగ్రామ్ నుంచి ఎంతో కొంత సంపాదించాలనుకున్నానని మోనాలిసా వెల్లడించింది. తనకు సోషల్ మీడియాలో సపోర్ట్ చేస్తున్న ప్రతీ ఒక్కరికీ మోనాలిసా ధన్యవాదాలు తెలిపింది. అన్ని పరిస్థితులు బాగుంటే మరోసారి కుంభమేళాకు వస్తానని మోనాలిసా స్పష్టం చేసింది. ఇటీవల మహా కుంభమేళాలో వైరల్ అయిన మోనాలిసాను చూసేందుకు అక్కడికి వెళ్లిన యూత్, భక్తులు, మీడియా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు తెగ వెంటపడ్డారు. ఆమెతో ఫోటోలు దిగేందుకు, ఇంటర్వ్యూలు తీసుకునేందుకు ఎగబడ్డారు. ఆమె ఎక్కడికి వెళ్లినా వెంబడిస్తూ.. తెగ ఇబ్బంది పెట్టారు. దీంతో ఆమె వ్యాపారం తగ్గిపోయింది. ఇక మోనాలిసాను కాపాడుకునేందుకు ఆమె కుటుంబ సభ్యులు ఎప్పుడూ వెంట ఉండటంతో వాళ్ల వ్యాపారం కూడా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో ఆమె అక్కడే ఉంటే పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని భావించిన మోనాలిసా కుటుంబం ఆమెను తమ స్వగ్రామానికి పంపించేశారు. వల ఆమె రైలులో ఇంటికి వెళ్తూ.. వీలైతే మళ్లీ కుంభమేళాకు వస్తానని తెలిపింది.

## గ్రంథాలయానికి 163 ఆధ్యాత్మిక పుస్తకాలు బహుకరణ

:ధ్యాన పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ఎం మురళీధర్ గ్రంథాలయ శాఖ అధికారి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్6:**



నందికొట్కూరు గ్రంథాలయానికి 163 ఆధ్యాత్మిక పుస్తకాలు ధ్యాన పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో బహుకరించినారని ఆధ్వర్యంలో గ్రంథాలయ శాఖ అధికారి ఎం మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ,ఈ ఆధ్యాత్మిక పుస్తకాల ద్వారా యువతలో ఆధ్యాత్మిక చైతన్యం కలుగుతుందని, దైవం పట్ల నమ్మకం మనశాంతి కలుగుతాయని యువత ప్రజలు ఆధ్యాత్మిక పుస్తకాల పైన కొంత సమయం కేటాయించడం వల్ల చెడు ఆలోచన వదిలి మంచి ప్రవర్తనతో సమాజంలో మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో మరిన్ని సామాజిక సంస్థలు కూడా గ్రంథాలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రంథాలయానికి ఆధ్యాత్మిక పుస్తకాల అందించిన ధ్యాన పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ నిధులను దారిమళ్లించే ప్రయత్నం



**భవన నిర్మాణ సంక్షేమ బోర్డును నిధులను భవన నిర్మాణ కార్మికులకు మాత్రమే అందజేయాలి**
**కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ నిధులను దారిమళ్లించే ప్రయత్నం చేయడం దారుణం**
**ఐ.ఎఫ్.టీ.యు రాష్ట్ర కోశాధికారి ఎస్.బాలరాజు**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు అక్టోబర్ 6 సోమవారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం లక్షలాదిమంది కార్మికులు అనేక సంవత్సరాలు సుదీర్ఘకాలం పోరాడు సాధించుకున్న సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు ఉంటున్నాయని, యధావిధిగా భవన నిర్మాణ సంక్షేమ బోర్డును నిధులను భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు మాత్రమే అందజేయాలని, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కోశాధికారి ఎస్.బాలరాజు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ నిధులను దారిమళ్లించాలని ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు.సోమవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని కార్మిక శాఖ కార్యాలయంలోని అధికారి శ్రీకాంత్ గారికి భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ.ఎఫ్.టి.యు) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కోశాధికారి ఎస్.బాలరాజు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో లక్షలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారు అని తెలిపారు. నేడు భవన నిర్మాణ రంగంలో ఇసుక అందుబాటులో లేక పనులు కోల్పోయి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ఇసుకను ఉచితంగా ఇచ్చి జీవనోపాధి చూపిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంవత్సరం గడిచిన ఇసుకని అందని ద్రాక్షగా మార్చిందని ఆరోపించారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ప్రకారం కార్మికుల సంక్షేమ పథకాలు నిలుపుదల చేసేందుకు ఇచ్చిన 1214 సర్కులర్ ను రద్దుచేసి ,యధావిధిగా భవన నిర్మాణ సంక్షేమ బోర్డును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాలుగా ప్రమాదాల బారిన పడిన కార్మికులకు ఇవ్వాల్సిన నష్టపరిహారంను తక్షణమే ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారికి మరియు ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను వెంటనే ఉచితంగా ఇచ్చి ఉపాధి చూపించాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే 13 గంటల పనివిధానం రద్దు చేసి, 8 గంటల పనివిధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు బాబు,డివిజన్ నాయకులు మల్లికార్జున ,వెంకటేష్,నరేంద్ర,రఘు, మల్లేశప్ప,తదితరులు పాల్గొన్నారు.

## మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా కల్లుపల్లి సురేంధర్ రెడ్డి

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 06**



ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపి ఏంఎఫ్) రాష్ట్ర కార్యదర్శిగా తిరుపతికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కల్లుపల్లి సురేంధర్ రెడ్డి నియమింప పడ్డారు. విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేస్తూ తిరుపతికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కల్లుపల్లి సురేంధర్ రెడ్డిని రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఏపి ఏంఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిల్లీబాబు రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా కల్లుపల్లి సురేంధర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు మొదటగా డిల్లీబాబు రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, యూనియన్ బలోపేతానికి అందరిని కలుపుకొని కృషి చేస్తానన్నారు.

## అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

**అధిక వర్షాల వల్ల నష్టపోయిన ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలనీ తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా:%CPI,AIKS**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు అక్టోబర్ 6 సోమవారం
అధిక వర్షాలు వల్ల నష్టపోయిన పంటలను ఆదుకోవాలంటే ప్రతి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, రైతు సంఘం జిల్లా కోశాధికారి కేసి జబ్బర్,సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్ తెలిపారు.
సోమవారం రోజున సిపిఐ, ఏపీ రైతు సంఘం జిల్లా సమితి పిలుపుమేరకు ఎమ్మిగనూరులో వర్షానికి పాడైపోయిన వివిధ పంట ఉత్పత్తులను చేతపట్టుకుని సోమప్ప సర్కిల్ నుండి తాహశీ ల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి, అనంతరం ధర్నా చేపడం జరిగిందని, ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ మండల నాయకులు తిమ్మ గురుడు అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న, ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి కేసి జబ్బర్, సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్ మాట్లాడుతూ
జిల్లాలో రైతులు అన్ని రకాల పంటలు విస్తారంగా లక్షలాది ఎకరాలలో సాగు చేయడం జరిగిందని, కానీ వరుడు కన్నెర్ర చేసి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చేతికొచ్చిన పంటలు పూర్తిగా నీటిపాలై రైతులకు దుఃఖాన్ని మిగిల్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సాధారణంగా రావలసిన వర్షపాతం కన్నా 37.9% వర్షం అధికంగా వచ్చి పంటలు కొట్టుకుపోవడం జరిగిందని, జిల్లాలో రైతులు వేసిన ప్రధాన పంటలు ఉల్లి, టమాటా, పత్తి, వేరుశనగ, ఆముద, కొర్ర,కంది, జొన్న, సద్ద, మిరప, తదితర పంటలు అధిక వర్షాలకు భూమిలోనే కుళ్ళిపోవడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ లో రైతులు పెట్టుబడులు కోసం బ్యాంకులలో, ప్రవేట్ వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అధిక వడ్డీకి అప్పులు తెచ్చి పంటలు సాగు చేయడం జరిగిందని, ప్రధానంగా ఉల్లి పంటకు ఒక ఎకరాకు రైతులు ఒక లక్ష నుండి 1,50,000 వరకు పెట్టుబడి పెట్టారని మరియు మిర్చి పంటకు 2 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోవడం జరిగిందని రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని వారు తెలిపారు.
ఇంత పెద్ద ఎత్తున రైతంగానికి నష్టం జరిగిన ప్రభుత్వ అధికారులు కానీ పాలకులు గానీ ఏం పట్టించుకోకుండా ఈ సమస్య తమది కాదన్నట్లు వ్యవహరిస్తున్నారని, క్షేత్రస్థాయిలో దిగి పంటలు పరిశీలన చేసిన అధికారులు ఒక్కరు కూడా లేరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులను వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని ఆ నివేదిక ఆధారంగా ప్రతి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని, అదేవిధంగా ఫసల్ బీమా, వాతావరణ బీమా, పంట ఇన్సూరెన్స్ పూర్తిస్థాయిలో వర్తింపు చెయ్యాలని అదేవిధంగా బ్యాంకుల్లో ఉన్న అప్పులను రద్దుచేసి, రబీ సీజన్లో 90 శాతం సబ్సిడీతో కూడుకున్న విత్తనాలను రైతులు అందించాలని, జిల్లాలో ఉన్న అన్ని మండలాలను అధిక వర్షాల వల్ల నష్టపోయిన మండలాలుగా గుర్తించాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తాహశీల్దార్ కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బీజీ విరుపాక్షి, సిపిఐ మరియు రైతు సంఘం నాయకులు బజారి,బీపీ వెంకటేష్, ఇస్మాయిల్, షరీఫ్,విజయేంద్ర, వీరేష్, కాజా,ఆంజనేయ,రాము, హనుమంతు,టైలర్ కాజా, నరసింహులు,వెంకటేష్, అమృత,రఫీక్,అబ్దుల్లా, నరసప్ప,ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 276 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి**

**జిల్లా కలెక్టర్ డా,ఎస్. వెంకటేశ్వర్‌లి**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,అక్టోబర్,06**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్ తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో పాటు డి ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు నారాయణవనం మండలం సుబ్బానాయుడు కండ్రిగ కు చెందిన లక్ష్మయ్య అను అతను ప్రమాదం వలన సుమారు మూడు సంవత్సరాల నుండి నడవలేని పరిస్థితిలో మంచం పై వున్నానని తనకు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరి కలెక్టర్ గారికి అర్జీని సమర్పించగా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ స్వయంగా అర్జీదారుని దగ్గరకు వెళ్లి అతని పరిస్థితిని పరిశీలించిన వెంటనే ప్రత్యేక పెన్షన్ గా పరిగణలోకి తీసుకొని ప్రభుత్వానికి తగిన సిఫార్సులను తయారు చేసి పంపవలసిందిగా డిఆర్డిఎ పి డి, డిసి హెచ్ ఓ లను కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవిన్యూ-157, పౌర సరఫరాల శాఖ -10, సెర్ఫ్ -10, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -06, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ -17, పోలీసు శాఖ -15, విద్యుత్ శాఖ -5, డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ -04, పబ్లిక్ హెల్త్ -03, హౌసింగ్ -2,టి టి డి - 01, తుడ-1, ఎండోమెంట్ -02, రిజిస్ట్రేషన్ %ఛ% స్టాంప్స్-03, ఎ పి ఎస్ ఆర్టిసి - 01,బ్యాంకింగ్-01, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ - 1,రూరల్ వాటర్ సప్లై-02,అనిమల్ హుస్బంద్రి- 01, కాలేజి ఎడ్యుకేషన్-02,స్కూల్ ఎడ్యుకేషన్-05, భూగర్భ గనుల శాఖ-1, ఫిషరీస్ -01, వాటర్ రిసోర్సెస్ -1, బి సి వెల్ఫేర్ -01, ట్రైబల్ వెల్ఫేర్-02, సమగ్ర శిక్ష- 01, వెరసి మొత్తం 276 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# నష్టపోయిన రైతులందరినీ ఆదుకోవాలి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 6**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రెవెన్యూ-వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనవేసి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు డిమాండ్ చేశారు. సోమవారం సి.బెళగల్ తహసిల్దార్ కార్యాలయం దగ్గర సిపిఐ నాయకులు శేషు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలు సి.బెళగల్ రైతాంగం అతలాకుతలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులు అధిక పెట్టుబడులు పెట్టి విస్తారంగా పంటలు పండించారని, అయితే దురదృష్టవశత్తు అధిక వర్షాలు కారణంగా చేతికి వచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతిని, రైతులు పూర్తిగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో భారీ వర్షాల కారణంగా పంట పొలాల్లో నీళ్లు నిలిచిపోవడం వల్ల పంటలు పూర్తిగా కుళ్ళిపోయి రైతులకు కన్నీరు మిగిల్చాయని, టమోటా, ఉల్లి, కంది, ఆముదం, మిర్చి, కొర్ర, సజ్జ, వేరుశనగ తదితర పంటలు అధిక నష్టాలు వచ్చాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వంకలు వాగుల దగ్గర చుట్టుపక్కల దెబ్బతిన్న పంటలు మాత్రమే అంచన వేశాయని, ఇది కరెక్ట్ పద్ధతి కాదని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించేంతవరకు సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే ఉల్లి , టమోటా రైతులకు గిట్టుబాటు ధర లేక పండించిన పంటను రోడ్ల పైన పారబోసే పరిస్థితి దాపురించిందని, కావున ఉల్లి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మద్దిలేటి, దుబ్బన్న, శ్రీనివాసులు, సి.బెళగల్ గ్రామ రైతులు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తాం: తహసిల్దార్ వెంకటలక్ష్మి


**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**



అక్టోబర్ 6 ప్రజా సమస్యల పరిష్కార వేదిక లోని ప్రతి దరఖాస్తును నిర్ణిత సమయంలో నాణ్యతగా పరిష్కరిస్తామని తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ రాణెమ్మ అన్నారు. సోమవారం సి.బెళగల్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మూడు దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు.మారందొడ్డి, బ్రాహ్మణ దొడ్డి, ఈర్లదిన్నె గ్రామాల ప్రజలు గతంలో జరిగిన రీ సర్వేలోపొరపాట్లు ఉన్నాయని, తమ పొలాన్ని కొలిచి హద్దులు ఏర్పాటు చేయాలని దరఖాస్తులు ఇచ్చారని తహసిల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, ఏపీఓ రామన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా భాను తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబరు 07న పౌర్ణమి గరుడ సేవ

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి,అక్టోబర్ 06.**



తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబరు 07వ తేదిన పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరుగనుంది .ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమిస్తారు.



## క్యాన్సర్ నివారణ టీకాలు వేసిన జానకి ఫౌండేషన్

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 6**

బచ్చు జానకిరాం పౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ (హెచ్పి వి )
టీకా వేసిన డాక్టర్.బి, రవీంద్రబాబు, డాక్టర్.బి, సాయివాణి లు సోమవారం నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా,మండలంలోని తరిగోపుల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులలో సోమవారం క్యాన్సర్ నివారణ టీకాలు వేసిన కర్నూలు ఓమెగా హాస్పటల్ ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు డాక్టర్.రవీంద్రబాబు ఆరు నెలల కిందట విద్యార్థులకు ఉచితంగా టీకాలు వేశారు, రెండో విడత డోసును సోమవారం వేశారు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కు వచ్చి
డాక్టర్" రవీంద్రబాబు సొంత ఊరైన తరిగోపుల గ్రామానికి వచ్చి
ఎంతో ఖరీదైన క్యాన్సర్ హెచ్ పి వి నివారణ టీకాలు వేస్తున్నందుకు విద్యార్థులుఇంతలా పెద్ద విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం పరిచి బచ్చు జానకిరామ్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, నాగార్జున రెడ్డి,జయ నాగేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, మరియు కర్నూల్ కిడ్నీ , క్యాన్సర్ కేర్ గాయత్రి ఎస్టేట్ కర్నూల్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక




# డబ్బు సంపాదించాలనుకుంటున్నారా..



డబ్బు సంపాదించడం చాలా ముఖ్యం. కానీ, అందరూ ఇలా చేయలేరు. దీనికోసం సీక్రెట్స్ పాటించొచ్చు. అవేంటో తెలుసుకోండి. డబ్బు ఉంటే ఏ తప్పులు చేసినా పట్టించుకోరు. డబ్బుకి లోకం దాసోహం. అందుకే, చాలా మంది డబ్బు సంపాదించాలనుకుంటారు. ఇది ఆలోచనలో ఉంటుంది. కానీ, ప్రయత్నాల్లో ఉండదు. అలాంటి వారు కొన్ని టిప్స్ ఫాలో అయితే ఈజీగా మనీని సంపాదించొచ్చు. ధనవంతులు అవ్వాలంటే కొన్ని ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

పెట్టుబడులు..డబ్బు సంపాదించాలంటే ముందుగా వచ్చే డబ్బుని కొన్ని చోట్ల పెట్టుబడులు పెట్టాలి. ఇలా పెడుతుంటే రోజులు మారే కొద్దీ మీ డబ్బు రెట్టింపు అవుతుంది. అయితే, అవి జెన్యూన్ అవునో కాదో తెలుసుకోండి. లేకపోతే మోసపోయే ప్రమాదముంది. అప్‌డేట్ అవ్వడం.. అదే విధంగా ముందుగా ప్రభుత్వాలు ఇచ్చే స్కీమ్స్, కొత్తగా వచ్చే మార్కెట్ అప్ డేట్స్ గురించి తెలుసుకోవాలి. కొన్ని సంస్థలు తక్కువ వ్యవధిలోనే మీ డబ్బుకి ఎక్కువ డబ్బుని కలిపి అదనంగా ఇస్తారు. వాటి గురించి తెలుసుకోవడానికి బిజినెస్ ఎక్స్‌పర్ట్స్‌ని అడిగి తెలుసుకోండి. వీటి వల్ల మీకు చాలా వరకూ అవగాహన వస్తుంది.


స్మార్ట్ వర్క్.. అందరికీ ఉండేది ఒకే సమయం. కానీ, దానిని విభజించుకునే పద్ధతి వేరుగా ఉంటుంది. డబ్బు సంపాదించే వారు హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్‌కి ఇంపార్టెన్స్ ఇస్తారు. తమ డబ్బుని త్వరగా పెంచుకునేందుకు మార్గాలను అన్వేశిస్తారు. అదే విధంగా, మనీ మేనేజ్‌మెంట్, ట్యాక్సేషన్, ఇన్వెస్ట్‌మెంట్ పద్ధతులు ఇలా ఒక్కో విషయం గురించి ఆలోచించి అలా పెట్టుబడులు పెట్టి డబ్బు సంపాదిస్తారు.

చివరిగా.. డబ్బు సంపాదించడం ముఖ్యమే. కానీ, అందుకోసం ఎలా అయినా డబ్బు సంపాదించడం కాకుండా సరైన పద్ధతిలో డబ్బు సంపాదించాలి. అదే విధంగా ఈ వేటలో పడి మీ కుటుంబంతో గడిపే విలువైన సమయాన్ని దూరం చేసుకోవద్దు. అన్ని ఆస్వాదిస్తూనే మీ డబ్బుని పెంచుకునే ప్రయత్నం చేయండి. ఆల్ ది బెస్ట్


---











# ఈ వ్యాయామాలు చేస్తే.. మీ చేతులు నాజూగ్గా మారతాయి..!



కొంతమంది చేతులు లావుగా ఉంటాయి. వీళ్లు స్లీవ్‌లెస్ వేసుకోవడానికి అంతగా ఇష్టపడరు. చేతులను నాజూగ్గా మార్చడానికి కొన్ని వ్యాయామాలు సహాయపడతాయి. చాలామంది అమ్మాయిలు, మహిళలు.. స్లీవ్‌లెస్, షార్ట్‌హ్యాండ్స్ ఉన్న టాప్స్ వేసుకోవడానికి వెనకాడుతూ ఉంటారు. ఎందుకంటే వారి చేతులు బాగా లావుగా ఉండడమే. చాలామందికి మోచేతికి పైన కొవ్వు పేరుకుని చేతులు వదులుగా కనిపిస్తుంటాయి. దీనితో వాటిని కవర్ చేసుకోవడానికి.. లాంగ్ హ్యాండ్స్ ఉన్న డ్రెసెస్ మాత్రమే వేసుకుంటూ ఉంటారు.. స్లీవ్‌లెస్, షార్ట్‌హ్యాండ్స్ వేసుకోవడానికి ఎబ్బెట్టుగా ఫీల్ అవుతాయి. అయితే.. లావుగా ఉన్న చేతులను కొన్ని వర్కవుట్స్‌తో నాజూకుగా మార్చుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. పుషప్స్... నేలమీద బోర్లా పడుకోవాలి. రెండు చేతులను దూరంగా, అరచేతులు భూమికి ఆనేలా ఉంచాలి. అలాగే పాదాలను మునివేళ్లపై ఉంచి శరీరాన్ని అంతటినీ నెమ్మదిగా పైకిలేపి తిరిగి యథాస్థానానికి తేవాలి. ఛాతీ నుంచి మోకాళ్లవరకు భూమికి నెమ్మదిగా తాకేలా చేయాలి. తిరిగి వెంటనే శరీరాన్ని అరచేతులపై బ్యాలెన్స్ చేసుకుంటూ పైకి లేపాలి. ఈ వ్యాయామాన్ని కొత్తగా మొదలుపెట్టేవారు అయిదు నుంచి పదిసార్లు చేస్తే చాలు. ఇలా పుషప్స్ చేయడం ద్వారా చేతులు, భుజాల్లోని కండరాలు బలపడతాయి. చేతులలో కొవ్వు కరుగుతుంది. ఛాతీ, భుజాలు, కాళ్ల కండరాలతోపాటు నడుమునీ దృఢంగా చేస్తుందట. కాబట్టి, వారంలో కనీసం మూడు, నాలుగు రోజులు ఇవి చేయడం మంచిదని నిపుణులు అంటున్నారు.

బైసప్ కర్ల్స్.. చేతులలో కొవ్వు కరిగించడానికి.. 5 నుంచి 15 కేజీల మధ్య మీరు ఎత్తగలిగే వెయిట్ తీసుకోండి. వెన్నుని నిటారుగా ఉంచి, మోకాళ్లను మాత్రం కాస్త వంచి వాటిని నెమ్మదిగా భుజం వరకూ తీసుకురావాలి. ఆపై చేతి కండరాల్ని గట్టిగా హోల్డ్ చేయాలి. రెండు నిమిషాలాగి నెమ్మదిగా వదులుతూ యథాస్థానానికి చేతిని తీసుకురావాలి. ఇలా రోజూ ఐదారుసార్లు చేయాలి.

ట్రైసప్ ప్రెస్.. చేతుల్ని టోన్ చేయడానికి ఇది బెస్ట్ ఎక్స్‌అర్‌సైజ్. ముందుగా మీ పాదాలను భుజం వెడల్పులో ఉంచి, వెన్నుని నిటారుగా పెట్టి నిలబడండి. రెండు చేతులతో డంబెల్స్ పట్టుకోండి. ఆపై చేతుల్ని వదులుగా చేసి రెండు చేతులతో వెయిట్స్‌ని తలవెనక్కి తీసుకెళ్లండి. ఇప్పుడు చేతి కండరాల్ని బిగించి, నెమ్మదిగా వదలండి. ఇలా పది సార్లు చేస్తే సరి. కొవ్వు కరిగి చేతులు నాజూగ్గా మారతాయి. ఆర్మ్ సర్కిల్స్... నిటారుగా నిల్చొని రెండు చేతులను చాపి, వాటిని సర్కిల్ లాగా గుండ్రంగా తిప్పాలి. తర్వాత డైరెక్షన్ మార్చి మళ్లీ తిప్పాలి. ఇలా 30 సర్కిల్స్ చేయాలి. ఇలా చేయడం ద్వారా చేతుల్లోని కొవ్వు కరుగుతుంది. హ్యాండ్ స్ట్రెచ్... రెండు చేతులను వెనక్కి వంచి ఒకదాని సాయంతో మరొక దాన్ని బలంగా సాగదీయాలి. చేతులను ఇలా స్ట్రెచ్ చేయడం ద్వారా అక్కడి చర్మం బిగుతుగా మారుతుంది.

---

# నిద్రపోయేప్పుడు ఈ పొరపాట్లు చేస్తే.. మొటిమలు వస్తాయ్..!



అమ్మాయిలను ఎక్కువగా ఇబ్బందిపెట్టే.. సౌందర్య సమస్యల్లో మొటిమలు మొదటి ప్లేస్‌లో ఉంటాయి. మొటిమల కారణంగా నొప్పి, వాపు కూడా బాధపెడుతూ ఉంటాయి. మొటిమలు, మొటిమల కారణంగా వచ్చే మచ్చలు, గుంతలు మన ముఖాన్ని అందవిహీనంగా మారుస్తాయి. కాలుష్యం, శరీరంలో వేడి, అధిక సెబమ్ విడదల కావడం, హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపాలు, జన్యుపరమైన సమస్యలు వంటి కారణాల వల్ల మొటిమల సమస్య వేధిస్తూ ఉంటుంది. అంతేకాదు, మనం నిద్రపోయే విధానం కారణంగానూ, నిద్రపోయేప్పుడు మనం చేసే పొరపాట్ల కారణంగా మొటిమల సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.

మేకప్ రిమూవ్ చేయకుండా నిద్రపోతున్నారా..

కొంతమంది ఓపిక లేక, నిర్లక్ష్యం కారణంగానూ..







కొందరు మేకప్ రిమూవ్ చేయకుండానే నిద్రపోతూ ఉంటారు. కొందరైతే మేకప్ సరిగ్గా రిమూవ్ చేయకుండా నిద్రపోతూ ఉంటారు. ఫలితంగా చర్మ రంధ్రాల్లో మేకప్ అవశేషాలు ఉండిపోయి.. మూసుకుపోతాయి. తద్వారా మొటిమలొస్తాయి. అంతేకాదు, మనం నిద్రపోయినప్పుడు.. శరీరంలో ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలు పూర్తిగా పడిపోతాయి. తద్వారా చర్మంలో ఎక్కువ కొలాజెన్ ఉత్పత్తై.. చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఇది మన సౌందర్యాన్ని పెంచుతుంది. ఇది జరగాలంటే.. చర్మంపై ఎలాంటి మేకప్ ఉత్పత్తులు లేకుండా, క్రీమ్‌లు వాడకుండా ఉండడం మంచిది.

తలకు నూనె ఎక్కువ పెడుతున్నారు..

కొందరు ఉదయం తలస్నానం చేయవచ్చని.. రాత్రి పూట తలకు, జుట్టుకు ఫుల్‌గా నూనె పెట్టి నిద్రపోతుంటారు. అయితే, దీనికారణంగా.. మొటిమల సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. కుదుళ్లలోని జిడ్డుదనం పరోక్షంగా ముఖ చర్మంపై సీబమ్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇలా అవసరానికి మించి ఎక్కువ నూనెలు ఉత్పత్తవడం వల్ల ముఖంపై మొటిమలొస్తాయి. కాబట్టి పడుకునే ముందు ఈ అలవాటును మానుకోమంటున్నారు నిపుణులు. దీనికి ప్రత్యామ్నాయంగా.. తలస్నానం చేయడానికి రెండు గంటల ముందు జుట్టుకు నూనె పట్టించి.. తలస్నానం చేయండి.

దిండు కవర్లు శుభ్రంగా లేకపోయినా..

కొందరు దిండు కవర్లు.. రెగ్యులర్‌గా మార్చరు. దీని కారణంగానూ మొటిమల సమస్య ఎదురవుతుందని నిపుణులు అంటున్నారు. సాధారణంగా మన చర్మం విడుదల చేసే నూనెలు, చెమట, బ్యాక్టీరియాతో పాటు మృతకణాలూ దిండు పైకి చేరతాయి. రోజూ ఈ ప్రక్రియ జరుగుతుంటుంది. ఇక ఇదే దిండును రోజుల తరబడి ఉపయోగించడం వల్ల అవి చర్మ రంధ్రాల్లోకి చేరి.. వాటిని మూసేస్తాయి. ఫలితంగా మొటిమలొస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే.. వారానికోసారి తప్పకుండా దిండు కవర్లను మార్చడం, దిండ్లను వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేయడం, సిల్క్ బెడ్‌షీట్లు, దిండు కవర్లను ఉపయోగించడం మంచిది.

---



# పిల్లలు ఫోన్స్ ఎక్కువగా వాడుతున్నారా..









నేటి కాలంలో పిల్లలు ఫోన్స్‌కే అడిక్ట్ అయిపోతున్నారు. ఆ అలవాటుని దూరం చేయాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. పెరిగే పిల్లల్ని ఫోన్స్‌కి ఎంత దూరంగా ఉంచితే అంత మంచిది. కానీ, పిల్లలు ఫోన్ లేకుండా ఉండలేని పరిస్థితి. వారు కడుపు నిండా తినాలన్నా, పేరెంట్స్‌ని డిస్టర్బ్ చేయొద్దన్నా మొదటగా వారిని ఎంగేజ్ చేసేది ఫోన్స్. కానీ, ఫోన్ వాడకం అంత మంచిది కాదు. ఈ అలవాటుని దూరం చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

ఎంగేజ్ చేయడం.. అదే విధంగా, పిల్లలకి రకరకాల కళల్లో వారిని ఎంగేజ్ చేయాలి. ఉదహారణకి సంగీతం, పేయింటింగ్, డ్యాన్స్ ఇలా వారికి వేటిపై ఇష్టముందో తెలుసుకుని వాటిని నేర్చుకునేలా చేయండి. దీని వల్ల వారు కొత్త విషయాలని నేర్చుకుంటారు. దీంతో వారు ఫోన్ వాడకం తగ్గుతుంది.

బయట ఆడుకోనివ్వడం.. ఇంతకుముందు కాలంలో పిల్లలు బయట ఎక్కువగా ఆడుకునేవారు. కానీ, ఈ మధ్యకాలంలో పేరెంట్స్ అలా ఆడుకోనివ్వట్లేదు. ఇంట్లోనే బొమ్మలు కొనిచ్చి ఆడుకోమంటున్నారు. వీటి వల్ల పిల్లలు బోర్‌గా ఫీల్ అవుతారు. అలా కాకుండా ఉండాలంటే పిల్లల్ని బయటికి పంపించి ఆడుకోనివ్వండి. కొత్తగా పరిచయాలు, స్నేహాలు మొదలైతే వారు ఫోన్స్, టీవీల నుంచి దూరమవుతారు. బయట ఆడుకుంటారు. దీంతో వీరు మానసికంగా హెల్దీగా ఉంటారు.

కథల పుస్తకాలు.. అదే విధంగా పిల్లలకి మంచి బొమ్మలతో ఉండే కథల పుస్తకాలు, సాహిత్యం వంటివి ఇచ్చి చదువుకోమనొచ్చు. వీటి వల్ల పిల్లలు ఫోన్స్‌కి దూరం అవుతారు. కాబట్టి, ఇలా కూడా ట్రై చేయొచ్చు.

మీరు వాడకుండా.. అదే విధంగా, ఎప్పుడైనా పిల్లలు తల్లిదండ్రుల్ని చూసే ప్రతి విషయాన్ని నేర్చుకుంటారు. అందుకే వారి ముందు మీరు కూడా ఫోన్ వాడకాన్ని తగ్గించండి. వీలైతే వారు లేని సమయంలో ఫోన్స్ వాడండి. వారితో టైమ్ స్పెండ్ చేయండి. వారిని మరో పనిలో ఎంగేజ్ చేసి అప్పుడు మీరు ఫోన్ వాడేలా చూసుకోండి. అది కూడా అవసరం ఉంటేనే ఫోన్ వాడండి.

---

# హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నప్పుడు తినండి..











రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే చాలా సమస్యాలు. ఈ సమస్య తగ్గాలంటే ఐరన్ రిచ్ ఫుడ్స్ తినడం మంచిది. అవేంటో తెలుసుకోండి. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నప్పుడు వీటిని తినండి.. హిమోగ్లోబిన్ ఎర్ర రక్త కణాల్లో ఉండే ప్రోటీన్. ఇది శరీరానికి ఆక్సిజన్‌ని తీసుకెళ్తుంది. హిమోగ్లోబిన్ తయారు అవ్వడానికి ఐరన్ చాలా అవసరం. మీరు తీసుకునే ఫుడ్‌లో ఐరన్ లేకపోతే, శరీరం తగినంత ఎర్ర రక్త కణాలకు ఉత్పత్తి చేయలేకపోతుంది. దీంతో కణాలకు హిమోగ్లోబిన్ లోపిస్తుంది. హిమోగ్లోబిన్ తగ్గితే.. బాడీలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగ్గితే రక్తహీనత ఏర్పడుతుంది. దీంతో నీరసం, బలహీనమవ్వడం, ఇతర సమస్యలకి కారణమవుతుంది. ఇలాంటప్పుడు హిమోగ్లోబిన్ స్థాయిలు పెరిగేందుకు డాక్టర్‌ని సంప్రదించడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకుంటే మీ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుకోవచ్చు.

గుడ్డు.. గుడ్డు కూడా ఐరన్‌కి మూలం. దీనిని తినడం వల్ల కూడా హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. దీంతో ఐరన్‌ని బాడీ అబ్జార్బ్ చేసుకుంటుంది. ఉడికించిన ఓ గుడ్డులో ఐరన్ ఉంటుంది. కాబట్టి, రోజూ గుడ్లు తినడం మంచిది. నారింజ, నిమ్మ.. ఈ రెండు పండ్లు కూడా ఐరన్ శోషణని పెంచుతుంది. ఈ సిట్రస్ ఫ్రూట్స్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఈ మొక్కల ఆధారిత మూలాల నుండి ఇనుము శోషణని పెంచుతుంది. ఐరన్ రిచ్ ఫుడ్స్‌తో పాటు విటమిన్ సి రిచ్ ఫుడ్స్ తింటే ఐరన్ శోషణని పెంచుతుంది..

పాలకూర.. పాలకూరలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన ఫోలేట్, ఐరన్ శోషణని మెరుగ్గా చేసే విటమిన్ సి వంటి ముఖ్య పోషకాలు కూడా ఉన్నాయి. వీటిని మీరు కూర, సలాడ్స్, ఆమ్లెట్స్, స్మూతీస్‌లా చేసుకుని తినొచ్చు.

హలీమ్ సీడ్స్.. వీటినే ఆలివ్ సీడ్స్, గార్డెన్ క్రెస్ సీడ్స్ అని కూడా అంటారు. ఇందులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఈ చిన్న గింజల్ని తీసుకుంటే హిమోగ్లోబిన్ పెరుగుతుంది. 100 గ్రాముల హలీమ్ సీడ్స్ తింటే 11ఐరన్ పెరుగుతుంది. ఈ గింజల్లో కాల్షియం, ఫోలిక్ యాసిడ్, విటమిన్ సిలు కూడా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఫోలిక్ యాసిడ్ ఎర్ర రక్త కణాలు పెరుగుతాయి. విటమిన్ సి ఇనుము శోషణని పెంచుతుంది. వీటిని మీరు సలాడ్స్, పెరుగు, స్మూతీల్లో కలుపుకుని తినొచ్చు. దానిమ్మ.. దానిమ్మ మంచి టేస్టీ ఫ్రూట్. ఇందులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. దానిమ్మలో విటమిన్ సి కంటెంట్ ఐరన్ శోషణని పెంచుతుంది. దానిమ్మ గింజల్ని తీసుకున్నా, ఆ జ్యూస్ తాగినా హిమోగ్లోబిన్ పెరుగుతుంది. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. అందుకే, వీటిని తీసుకోవడం మంచిది.

# తిరుమల తరహాలో శ్రీశైలం క్షేత్రాన్ని అభివృద్ధి: సీఎం చంద్రబాబు



అమరావతి: శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానం అభివృద్ధిపై దేవాదాయ, అటవీశాఖల అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. జ్యోతిర్లింగం, శక్తిపీఠం కలిగిన దివ్యక్షేత్రంగా వెలుగొందుతోన్న ఆలయ సమగ్రాభివృద్ధిపై చర్చించారు. ఏటా లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై సమీక్షించారు. తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆధ్యాత్మికంగా, పర్యాటక ప్రాంతంగా, పర్యావరణ పరంగా శ్రీశైలం ప్రాంతాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు స్పష్టంచేశారు. దేవాలయ అభివృద్ధి కోసం 2 వేల హెక్టార్ల భూమిని దేవాదాయశాఖకు కేటాయించేలా కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. శ్రీశైల క్షేత్రానికి జాతీయ రహదారులను అనుసంధానించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. శ్రీశైలంలోని పులుల అభయారణ్యం అభివృద్ధికి సూచనలు చేశారు. భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న కారణంగా, ఆలయ సమగ్రాభివృద్ధికి సత్వర చర్యలు అవసరం అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తున్న సందర్భంగా

# ఆటో డ్రైవర్లకు చంద్రబాబు చేసింది ఘరానా మోసం: షర్మిల

ఆటో డ్రైవర్ల సేవలో పథకంపై చంద్రబాబు సర్కారు మోసం చేసిందన్న షర్మిలకూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
13 లక్షల మందికి హామీ ఇచ్చి, 2.90 లక్షల మందికే పరిమితం చేశారని ఆరోపణ
గత వైసీపీ ప్రభుత్వానికి, ఇప్పటి టీడీపీకి ఈ విషయంలో తేడా లేదని వ్యాఖ్య
డ్రైవర్లందరి ఖాతాల్లో రూ.15 వేలు జమ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్
ట్యాక్సీ, భారీ వాహన డ్రైవర్లకూ పథకాన్ని వర్తింపజేయాలని సూచన



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, ప్రస్తుత అమలుకు పొంతన లేదని, ఇది డ్రైవర్లను ఘోరంగా మోసం చేయడమేనని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలోని డ్రైవర్ సోదరులకు మసిపూసి మారేడుకాయ చేశారని మండిపడ్డారు."చంద్రబాబుగారి హామీలు బారెడు.. వాటి అమలు మాత్రం మూరెడు. ఏ పథకం అమలు చేసినా సగం సగమే. అన్నింటా కోతలే. నేడు ఆటో డ్రైవర్ అన్నలకు చంద్రబాబు గారు చేసింది ఘరానా మోసం. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఎన్నికల్లో ఊదర గొట్టిన ప్రసంగాలకు, అమలు చేసిన ఆటో డ్రైవర్ల సేవలో 15 వేల పథకానికి పొంతనే లేదు. ఖాకీ చొక్కాలు వేసుకుని, ఆటోల్లో తిరిగినట్లు ఫొటోలకు పోజులిచ్చి, వారి కుటుంబాలను ఉద్ధరించినట్లు కాకమ్మ కబుర్లు చెప్పి, డ్రైవర్ అన్నలకు మసి పూసి మారేడుకాయ చేశారు. ఆటో డ్రైవర్లను మోసగించడంలో గత వైసీపీ ప్రభుత్వానికి, నేడు కూటమి ప్రభుత్వానికి తేడా లేదు. ఇద్దరూ దొందు దొందే. రాష్ట్రంలో బ్యాడ్జి కలిగిన ప్రతి డ్రైవర్ కి ఏటా 15 వేలు ఇస్తాం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఓనర్ కం డ్రైవర్ కింద 2.60 లక్షల మందికి మాత్రమే వాహన మిత్ర ఇచ్చిందని నాడు మీరు ఎద్దేవా చేశారు. 13 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉంటే 10 శాతం మందికి కూడా పథకం దక్కలేదని మండిపడ్డారు. అర్హతలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని హామీలు ఇచ్చారు. అన్ని మాటలు చెప్పి 15 వేల పథకాన్ని కేవలం 2.90 లక్షల మందికే ఎలా ఇచ్చారు చంద్రబాబు గారూ? రాష్ట్రంలో బ్యాడ్జి కలిగిన డ్రైవర్ల సంఖ్య %=సా% లెక్కల ప్రకారం సుమారు 15 లక్షలు. పోనీ మీ లెక్క ప్రకారం 13 లక్షల మంది బ్యాడ్జి కలిగిన వారికి కాకుండా మీరు కూడా 10 శాతం మందికే ఎలా ఇచ్చారు? మీరు సైతం ఓనర్ కం డ్రైవర్ విధానాన్ని ఎందుకు ఎంచుకున్నారు ? ఆటో తోలుకొని బ్రతికే వారిని ఎలా విస్మరించారు? పథకంలో కోత పెట్టేందుకు 18 నిబంధనలు ఎందుకు పెట్టారు? గత ప్రభుత్వం ఇచ్చిన దాంట్లో 30 వేల మందికి అదనంగా ఇచ్చిన మీరు 13 లక్షల ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఉద్ధరించినట్లా?ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 13 లక్షల మంది డ్రైవర్లకు పథకాన్ని వర్తింపజేయండి. అందరికి 15 వేల చొప్పున అకౌంట్లలో వేయండి. ట్యాక్సీ డ్రైవర్లకు, హెవీ వెహికల్ లైసెన్స్ కలిగిన ప్రతి ఒక్క డ్రైవర్ కి కూడా 15 వేలు ఇవ్వండి. అన్ని వర్గాల డ్రైవర్లతో కూడిన సాధికార సంస్థను ఏర్పాటు చేయండి" అని షర్మిల తన ప్రకటనలో పేర్కొన్నారు.

# చంద్రబాబు గారూ... మీ అలసత్వం కారణంగానే పేద విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారు: జగన్

**కురుపాం గురుకులంలో ఇద్దరు విద్యార్థినల మృతి చెందారంటూ జగన్ ఫైర్**
**ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని తీవ్ర విమర్శ**
**పాడైన ఆర్వో ప్లాంటును పట్టించుకోకపోవడమే కారణమని ఆరోపణ**
**మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్**
**ఇవి ప్రభుత్వ హత్యలేనని, సీఎం చంద్రబాబు క్షమాపణ చెప్పాలని వ్యాఖ్య**
**ప్రభుత్వ పాఠశాలలను ఉద్దేశపూర్వకంగా నాశనం చేస్తున్నారని విమర్శలు**



పార్వతీపురం :మన్యం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థినులు మృతి చెందినా ప్రభుత్వం కనికరం లేకుండా వ్యవహరిస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అలసత్వం కారణంగానే ఈ దారుణం జరిగిందని, ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఘటనకు నైతిక బాధ్యత వహించి, మృతుల కుటుంబాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, "కురుపాం గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంటు పాడవ్వడంతో విద్యార్థులు కలుషిత నీరు తాగారు. దీనివల్ల పచ్చకామెర్లు సోకి కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే ఇద్దరు బాలికలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. మరో ఎంతోమంది తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. 611 మంది చదువుతున్న పాఠశాలలో ఇంత జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు" అని విమర్శించారు. ఒక ప్రభుత్వం స్పందించాల్సిన తీరు ఇదేనా అని ప్రశ్నిస్తూ, "ముఖ్యమంత్రిగా మీరు, ఇంతమంది మంత్రులు ఉండి ఏం చేస్తున్నారు? గిరిజన, పేద పిల్లల ప్రాణాలంటే అంత చులకనా?" అని నిలదీశారు.

తమ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలను గుర్తు చేస్తూ, "పేదల తలరాతను మార్చేది చదువేనని నమ్మి, 'నాడు-నేడు' ద్వారా ప్రభుత్వ పాఠశాలలను దేవాలయాలుగా మార్చాం. కరెంటు, ఫ్యాన్లు, ఫర్నిచర్, డిజిటల్ ప్యానెళ్లు, సురక్షిత తాగునీరు, మరుగుదొడ్లు వంటి 11 రకాల మౌలిక సదుపాయాలు కల్పించాం. పిల్లల ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షించాం" అని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రైవేటు సంస్థలకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వ విద్యా వ్యవస్థను క్రమంగా నాశనం చేస్తున్నారని జగన్ ఆరోపించారు. "ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకు ప్రయాణం, టోఫెల్ శిక్షణ, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు, గోరుముద్ద వంటి పథకాలన్నింటినీ దెబ్బతీశారు. మీ దుర్మార్గాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 5 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. ఆర్వో ప్లాంట్లు మరమ్మతులకు గురైతే పట్టించుకునే నాథుడే లేడు. హాస్టళ్లలో విషాహారం తినడం, అనారోగ్యం పాలవడం సాధారణమైపోయింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నిర్లక్ష్యమే కురుపాం బాలికల ఉసురు తీసిందని పేర్కొన్న జగన్, ప్రభుత్వం తక్షణమే కళ్లు తెరవాలని హితవు పలికారు. పాఠశాలల్లో వసతులపై, విద్యార్థుల ఆరోగ్యంపై వెంటనే శ్రద్ధ పెట్టాలని సూచించారు. మరణించిన విద్యార్థినుల కుటుంబాలకు

ప్రభుత్వం తరఫున తక్షణమే రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం

# చలాన్ల విషయంలో కఠినంగా మారనున్న రూల్స్.. నిర్లక్ష్యం చేస్తే లైసెన్స్ రద్దు

**కేంద్ర రవాణా శాఖ ముసాయిదా ప్రకటన విడుదల**
**చలాన్లు కట్టకుండా వదిలేస్తే లైసెన్స్ రద్దవుతుంది జాగ్రత్త**
**45 రోజులు దాటితే వెహికల్ సీజ్**

**హైదరాబాద్:** ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వాహనం నడుపుతున్నారా.. మీ వాహనంపై ట్రాఫిక్ చలాన్ పడినా పట్టించుకోవడంలేదా.. అయితే, మీరు అప్రమత్తం కావాల్సిన సమయం వచ్చేసింది. పెండింగ్ చలాన్లు ఎన్ని ఉన్నా పోలీసులు ఆపినప్పుడు కడదాంలే అనుకుంటే ఇకపై కుదరదు. చలాన్ పడిన 45 రోజుల్లోగా చెల్లించలేదంటే అంతే.. ఐదు చలాన్లకు మించి పెండింగ్ లో ఉంటే లైసెన్స్ రద్దయినట్లు మీ మొబైల్ కు మెసేజ్ వస్తుంది. డ్రైవింగ్ లైసెన్సు రెన్యువల్ కాకపోవచ్చు కూడా.. మీ వాహనాన్ని ట్రాఫిక్ సిబ్బంది సీజ్ చేసే అవకాశం ఉంది. పెండింగ్ చలాన్ల విషయంలో కేంద్రం కఠిన చర్యలను ప్రతిపాదిస్తూ సెంట్రల్ మోటారు వెహికిల్స్ రూల్స్-1989లో కేంద్ర రవాణాశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు డ్రాఫ్ట్ రూల్స్ నోటిఫికేషన్‌ను తాజాగా విడుదల చేసింది.చలాన్ల జారీ, చెల్లింపు, అప్పీల్ చేయడం వంటి అంశాలను డిజిటల్ మానిటరింగ్, ఆటోమేషన్ ఆధారంగా వేగవంతం చేయాలని తెలిపింది. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనదారుకు సంబంధిత అధికారులు మూడురోజుల్లోగా ఎలక్ట్రానిక్ రూపంలో నోటీసు జారీ చేయాలని, ఫిజికల్ రూపంలో 15 రోజుల్లోగా నోటీసు పంపాలని స్పష్టం చేసింది.

**కొత్త రూల్స్ ఇవే..**

మోటారు వెహికిల్ యాక్టు కింద ఒక వాహనంపై 5 లేదా అంతకంటే ఎక్కువ చలాన్లు జారీ అయితే డ్రైవింగ్ లైసెన్సును సస్పెండ్ చేయొచ్చు.

చలాన్ చెల్లించడానికి ప్రస్తుతం ఉన్న 90 రోజుల గడువు 45 రోజులకు తగ్గింపు. ఈ గడువు దాటితే సదరు వాహనాన్ని అమ్మడం కుదరదు. డ్రైవింగ్ లైసెన్సులో మార్పులకు కానీ రెన్యువల్ కు కానీ వీలుండదు.చలాన్ కట్టకపోతే వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు ఉంటుంది.

ప్రస్తుత నిబంధనల ప్రకారం.. వాహనం ఎవరు నడిపినా రూల్స్ అతిక్రమిస్తే వాహన యజమాని పేరుపైనే చలాన్ జారీ అవుతోంది. ఇకపై, వాహనం నడిపిన వ్యక్తిని బాధ్యుడిగా చేయనున్నారు.





# వరద బాధితులకు పైసల్లేవ్.. మూసీకి లక్ష కోట్లా?

**హైదరాబాద్:** తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కమీషన్లు దండుకోవడానికే ప్రభుత్వం మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి డ్రామాలకు తెరలేపిందని విమర్శించారు.రాష్ట్రంలో వరదలతో నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వం వద్ద నిధులు లేవని చెబుతూ, మరోవైపు మూసీ సుందరీకరణకు ఏకంగా లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయడం దారుణమని ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ఇది కేవలం కమీషన్ల కోసమే చేపట్టిన పథకమని ఆయన ఆరోపించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా ఆయన వ్యక్తిగత విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేత హరీశ్ రావును చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నారని, ఆ భయంతోనే ఆయనపై నిత్యం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ప్రశాంత్ రెడ్డి అన్నారు.రాష్ట్ర బీజేపీ నేతలపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రజలు ఎంతో నమ్మకంతో 8 మంది ఎంపీలను గెలిపిస్తే, వారు రాష్ట్రానికి కనీసం 8 యూరియా బస్తాలు కూడా తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు. బీజేపీకి ఓటు వేయడం వృథా అని ఆ పార్టీ ఎంపీలే స్వయంగా నిరూపించారని ఆయన వ్యాఖ్యానించారు.

# బస్సు ఛార్జీలు పెంచితే బడుగుజీవులు ఎలా బతకాలి?




హైదరాబాద్: జంట నగరాల్లో సిటీ బస్సు చార్జీలను పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒక్కసారి కనీస చార్జీని ఏకంగా 10 రూపాయలు పెంచడం దుర్మార్గమని, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిర్ణయంతో పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పటికే నిత్యావసరాల ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమయంలో బస్సు చార్జీలు పెంచడం వల్ల ప్రతి ప్రయాణికుడిపై నెలకు అదనంగా 500 రూపాయల భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో బడుగుజీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కనీస చార్జీపై ఏకంగా 50 శాతం పెంచడం దారుణమని కేటీఆర్ అన్నారు. విద్యార్థుల బస్ పాస్ చార్జీలు, టీ-24 టికెట్ ధరలు పెంచిన ప్రభుత్వం, ఇప్పుడు సామాన్య ప్రజలపైనా భారం మోపుతోందని మండిపడ్డారు. ఉచిత బస్సు పథకం విఫలమవడం వల్లే ఆర్టీసీ దివాళా తీసిందని, ఇప్పుడు ఆ నష్టాన్ని పూడ్చుకోవడానికి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు.రాజధాని వాసులపై రోజుకు కోటి రూపాయల భారం మోపే ఈ నిర్ణయం, హైదరాబాద్ ప్రజలపై ముఖ్యమంత్రికి ఉన్న కక్షను స్పష్టం చేస్తోందని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.



# ఇప్పటికీ పాత పన్ను విధానంలో అదిరిపోయే బెనిఫిట్స్..

పూర్ణచందర్ మధ్యతరగతి వర్గం, వేతన జీవులకు ఊరట కలిగించేలా ఇటీవల బడ్జెట్‌లో ఆదాయపు పన్నుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు టాక్స్ లేదని స్పష్టం చేసింది. వేతన జీవులకు ఈ పరిమితి రూ. 12.75 లక్షల వరకు ఉంటుంది. అయితే ఇప్పటికీ పాత పన్ను విధానంలో చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం.

2025 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఇటీవల కీలక ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ముఖ్యంగా ఆదాయపు పన్ను విధానానికి సంబంధించి మధ్యతరగతి వర్గానికి అదిరిపోయే శుభవార్త చెప్పిందని చెప్పొచ్చు. పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయకుండా.. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో టాక్స్ రిబేట్ రూ. 12



లక్షలకు పెంచింది. సెక్షన్ 87కింద ఈ టాక్స్ రిబేట్ వర్తిస్తుంది. ఇంకా వేతన జీవులకు అదనంగా రూ. 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ పొందే సదుపాయం ఉంటుంది. అంటే.. వీరు రూ. 12.75 లక్షల వరకు టాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో శ్లాబుల్ని కూడా సవరించింది. దీని ద్వారా కూడా టాక్స్‌పేయర్లు బెనిఫిట్స్ పొందొచ్చు.

> రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ లేదు కాబట్టి కొత్త పన్ను విధానం ఇక్కడి వరకు ఓకే.. అయితే రూ. 12 లక్షలకుపైబడిన ఆదాయంపై అన్ని శ్లాబుల ప్రకారం టాక్స్ పడుతుంది. ఇక్కడే పాత పన్ను విధానంలో కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇందులో బోలెడన్నీ టాక్స్ డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్ ఉన్నాయని గుర్తించాలి.

గత కొంత కాలంగా కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది. ఇందులో భాగంగానే పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు ప్రకటించకుండా.. కొత్త పన్ను విధానంలో ఊరట కల్పిస్తూ.. డిఫాల్ట్ టాక్స్ రెజిమ్‌గా తీసుకొచ్చింది. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దాదాపు 74 శాతం టాక్స్ పేయర్లు కొత్త పన్ను విధానం కిందనే ఐటీ రిటర్న్లు దాఖలు చేశారు. అయితే.. ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన మార్పులతో దాదాపు 90 శాతం మంది వరకు కొత్త పన్ను విధానానికే మొగ్గుచూపే అవకాశం ఉంటుందని అంచనా వేశారు సీబీడీటీ ఛైర్‌పర్సన్ రవి అగర్వాల్. అయితే.. ఇప్పటికీ పాత పన్ను విధానం కొందరికి ఆకర్షణీయంగా ఉంటుంది. అందులో ఉన్న బెనిఫిట్స్ ఏంటో చూద్దాం.

రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ లేదు కాబట్టి కొత్త పన్ను విధానం ఇక్కడి వరకు ఓకే.. అయితే రూ. 12 లక్షలకుపైబడిన ఆదాయంపై అన్ని శ్లాబుల ప్రకారం టాక్స్ పడుతుంది. ఇక్కడే పాత పన్ను విధానంలో కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇందులో బోలెడన్నీ టాక్స్ డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్ ఉన్నాయని గుర్తించాలి. ఇక్కడ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి యోజన వంటి పలు పథకాల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు టాక్స్ ఆదా చేసుకోవచ్చు. పాత పన్ను విధానంలో హౌస్ రెంట్ అలవెన్స్ కూడా ఆదా చేసుకోవచ్చు. ఇది బేసిక్ శాలరీపై ఆధారపడి ఉంటుంది. బేసిక్ శాలరీలో సగం వరకు హెచ్‌ఆర్‌ఏ కింద పన్ను తగ్గించుకునే వెసులుబాటు ఉంది. ఇంకా రూ. 15 లక్షలకుపైగా ఆదాయం ఉన్నప్పుడు.. పాత పన్ను విధానంలోనే అన్ని టాక్స్ ఎగ్జెంప్షన్స్, డిడక్షన్స్ ఉన్నట్లయితే పన్ను తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడా స్టాండర్డ్ డిడక్షన్ కింద రూ. 50 వేలు పన్ను తగ్గించుకోవచ్చు. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై గరిష్టంగా రూ. 75 వేల వరకుబీ అదే విధంగా హెూం లోన్ వడ్డీపై రూ. 2 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. కింద రూ. 50 వేలు సహా ఇలా పెద్ద మొత్తంలో పన్ను వర్తించే ఆదాయం నుంచి తగ్గించుకొని ప్రయోజనం పొందొచ్చు. ఈ డిడక్షన్స్, పెట్టుబడులు ఉన్నవారు.. టాక్స్ తగ్గించుకునేందుకు ఇప్పటికీ పాత పన్ను విధానంవైపే చూస్తున్నారు.

# సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్లు పెంపు..



రిజర్వ్ బ్యాంక్ ఇటీవల రెపో రేట్లు తగ్గించిన నేపథ్యంలో.. ఇప్పుడు చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఇప్పుడు ఒక ప్రముఖ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు వెల్లడించింది. ఎంత బ్యాలెన్స్ ఉంటే వడ్డీ ఎలా ఉంటుందనేది మనం ఇప్పుడు తెలుసుకుందాం.

సాధారణంగా బ్యాంకులు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మాత్రమే వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తాయని అంతా అనుకుంటారు. అదే సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్ల గురించి చాలా మందికి తెలిసుండకపోవచ్చు. అవును.. సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ అంటే.. మీ బ్యాంక్ అకౌంట్లో ఉన్న డబ్బులపైనా బ్యాంకులు వడ్డీ చెల్లిస్తుంటాయి. ఇది మీరు మెయింటెయిన్ చేసే బ్యాంక్ బ్యాలెన్స్‌పై ఆధారపడి ఉంటుందని చెప్పొచ్చు. నెలవారీగా సగటున ఇంత బ్యాలెన్స్ ఉంటే.. ఇంత శాతం అని ఉంటాయి. ఇది అన్ని బ్యాంకుల్లో ఒకేలా ఉండదు. బ్యాంకుల్ని బట్టి వడ్డీ రేట్లు మారుతుంటాయి. ఇప్పుడు ప్రైవేట్ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన.. ఆర్‌బీఎల్ బ్యాంకు శుభవార్త చెప్పింది. సేవింగ్స్ అకౌంట్లలో వడ్డీ రేట్లకు సంబంధించి కీలక మార్పులు ప్రకటించింది. ఇది 2025, ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. రివైజ్డ్ వడ్డీ రేట్లను బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది.

ఈ బ్యాంకు తాజాగా ఎంపిక చేసిన కొన్ని బ్యాలెన్స్‌లపై వడ్డీ రేట్లను గరిష్టంగా 50 బేసిస్ పాయింట్ల వరకు పెంచగా.. ఇదే సమయంలో చిన్న మొత్తాల్లో బ్యాలెన్స్ నిర్వహించే వారికి మాత్రం 25 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లు తగ్గించినట్లు తెలిపింది. అకౌంట్లో రూ. 10 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటు పెరిగింది. అంతకుముందు 6 శాతంగా ఉండగా.. ఇప్పుడు 6.50 శాతం అందుతోంది. ఇక రూ. 50 కోట్ల నుంచి రూ. 75 కోట్ల వరకు వారికి వడ్డీ రేట్లు 75 బేసిస్ పాయింట్ల మేర పెరగ్గా ఇప్పుడు 6 శాతం వడ్డీ అందుతోంది.

రూ. లక్ష వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి అంతకుముందు 3.50 శాతం వడ్డీ అందేది. ఇప్పుడు అది 25 బేసిస్ పాయింట్లు తగ్గి 3.25 శాతానికి చేరింది. రూ. లక్ష నుంచి 5 లక్షల వరకు బ్యాలెన్స్ ఉన్న వారికి ఏకంగా ఒక శాతం వడ్డీ రేటు తగ్గింది. అంతకుముందు ఇది 5.50 శాతంగా ఉండగా.. ఇప్పుడు 4.50 శాతానికి దిగొచ్చింది. రూ. 5-10 లక్షలపై మాత్రం 5.50 శాతంగానే స్థిరంగా ఉంది.

రూ. 10-25 లక్షల బ్యాలెన్స్‌లపై 6 శాతం నుంచి 6.50 శాతానికి పెరిగింది. రూ. 25 లక్షల నుంచి రూ. 3 కోట్ల వరకు బ్యాలెన్స్ నిర్వహిస్తే వారికి 7.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది బ్యాంకు. రూ. 5 లక్షల వరకు అకౌంట్లో మెయింటెయిన్ చేసే వారికి మాత్రం వడ్డీ రేటు అంతకుముందుకంటే తగ్గిందని చెప్పొచ్చు.

> అకౌంట్లో రూ. 10 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటు పెరిగింది. అంతకుముందు 6 శాతంగా ఉండగా.. ఇప్పుడు 6.50 శాతం అందుతోంది. ఇక రూ. 50 కోట్ల నుంచి రూ. 75 కోట్ల వరకు వారికి వడ్డీ రేట్లు 75 బేసిస్ పాయింట్ల మేర పెరగ్గా ఇప్పుడు 6 శాతం వడ్డీ అందుతోంది.రూ. లక్ష వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి అంతకుముందు 3.50 శాతం వడ్డీ అందేది. ఇప్పుడు అది 25 బేసిస్ పాయింట్లు తగ్గి 3.25 శాతానికి చేరింది.

# ఒక్కరోజే 20 శాతం కుప్పకూలిన స్టాక్..

> ఒక్కరోజే షేర్ ధర రూ. 73.25 తగ్గింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5.68 వేల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 457 కాగా.. కనిష్ట విలువ రూ. 182.05 గా ఉంది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ 26 శాతానికిపైగా పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 30 శాతం తగ్గింది. 6 నెలల కాలంలో చూస్తే 20 శాతానికిపైగా పుంజుకుంది. గత ఐదేళ్లలో చూస్తే 1450 శాతం పెరిగింది.

భారత స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. సోమవారం సెషన్లో ఒక దశలో 700 పాయింట్లకుపైగా పడిపోయిన సెన్సెక్స్ ప్రస్తుతం 500 పాయింట్లకుపైగా నష్టాల్లో ఉంది. మార్కెట్లు పడిపోతున్న క్రమంలోనే ఒక స్టాక్ ఏకంగా 20 శాతం పడిపోయింది. దీని గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొని ఉంటాయని చెప్పొచ్చు. ఇక్కడ ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా.. నష్టాలు తప్పవు. క్షణాల్లో పరిస్థితి తారుమారయ్యే పరిస్థితి కూడా ఉంటుంది. అందుకే.. స్టాక్ మార్కెట్లపై పూర్తి అవగాహన ఉన్నప్పుడు మాత్రమే సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని.. ఆర్థిక నిపుణుల సలహాతో పెట్టుబడులు పెట్టాలి. ఇంకా ప్రస్తుతం స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఇలా జరుగుతుందని చెప్పొచ్చు. అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ రోజురోజుకూ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న నేపథ్యంలోనే ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు అస్థిరతకు లోనవుతున్నాయి. ఇప్పుడు సోమవారం రోజు కూడా దేశీయ స్టాక్ మార్కె సూచీలు పతనం అవుతున్నాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 500 పాయింట్లకుపైగా నష్టంతో 77,300 మార్కు పైన కదలాడుతోంది. ఇదే సమయంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 170 పాయింట్ల పతనంతో 23,400 మార్కు దిగువన ఉంది.



ఇలా మార్కెట్లు భారీగా పడుతున్న క్రమంలోనే కొన్ని స్టాక్స్ లాభాల్లో,, మరికొన్ని స్టాక్స్ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఇప్పుడు ఒక్కరోజే ఒక్క కారణంతో ఏకంగా 20 శాతం పడిపోయిన స్టాక్ గురించి మనం మాట్లాడుకుందాం. ఇదే తిలక్‌నగర్ ఇండస్ట్రీస్. ఇది ప్రముఖ విస్కీ బ్రాండ్.. మాన్షన్ హౌస్ పేరిట విస్కీ, జిన్, బ్రాండీ తయారీ, మార్కెటింగ్ సహా విక్రయం చేస్తుంటుంది. ఇప్పుడు తన మాన్షన్ హౌస్, సేవాయ్ క్లబ్ బ్రాండ్ పేరును ఇతర సంస్థలు వినియోగిస్తుండటంపై కంపెనీ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా.. దీనిని న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో స్టాక్‌పై భారీగా ఎఫెక్ట్ పడింది. దెబ్బకు 20 శాతం కుప్పకూలిపోయింది.

కిందటి సెషన్లో రూ. 366.45 వద్ద ముగిసిన ఈ స్టాక్ ఇవాళ స్వల్ప నష్టంతో రూ. 351 వద్ద ఓపెన్ అయినప్పటికీ.. కాసేపటికే పతనమైంది. చివరకు 19.99 శాతం నష్టంతో రూ. 293.20 వద్ద స్థిరపడింది. ఒక్కరోజే షేర్ ధర రూ. 73.25 తగ్గింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5.68 వేల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 457 కాగా.. కనిష్ట విలువ రూ. 182.05 గా ఉంది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ 26 శాతానికిపైగా పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 30 శాతం తగ్గింది. 6 నెలల కాలంలో చూస్తే 20 శాతానికిపైగా పుంజుకుంది. గత ఐదేళ్లలో చూస్తే 1450 శాతం పెరిగింది. ఏదేమైనా మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. అప్పుడే రిస్క్ లేకుండా లాభాలు అందుకోవచ్చు.

# లోన్ తీసుకునే వారికి ఊరట..



పర్సనల్, వెహికల్, గోల్డ్ వంటి వివిధ రుణాలు తీసుకునే వారికి ఊరట కల్పించే నిర్ణయం తీసుకుంది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. గరిష్ఠ వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఛార్జీల వంటి వివరాలన్నీ ముందుగానే బహిర్గతం చేయాలని రుణ దాతలను ఆదేశించింది. ఈ మేరకు ఎన్‌బీఎఫ్‌సీలకు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

వివిధ రుణాలపై విధించే వడ్డీ రేట్లలో పారదర్శక తీసుకొచ్చేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తగిన చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో పర్సనల్, వెహికల్, హెూమ్ లోన్, గోల్డ్ లోన్ వంటి వివిధ రకాల రుణాలకు సంబంధించి విధిస్తున్న గరిష్ఠ వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఛార్జీలు, బీమా వంటి వివరాలన్నీ బహిర్గతం చేయాలని బ్యాంకింగేతర ఫైనాన్స్ సంస్థలను ఆదేశించింది. లార్జ్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఇచ్చే ఎలాంటి రుణాలైనా తమ కస్టమర్లకు మొత్తం ఛార్జీల వివరాలను ముందే చెప్పాలని స్పష్టం చేసింది. అలాగే ఆయా రుణ దాతలు గరిష్ఠ రేట్లకు సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల నుంచి ఆమోదం పొందాల్సి ఉంటుందని తెలిపింది.

నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు మార్టగేజ్, వెహికల్, ప్రాపర్టీ, గోల్డ్, ఎడ్యుకేషన్ వంటి రుణాలపై విధించే మొత్తం గరిష్ఠ ఛార్జీలు (వడ్డీ రేటు, ప్రాసెసింగ్ ఫీ, ఇన్సూరెన్స్, ఇతర ఛార్జీలు) అన్నింటిని బహిర్గతం చేయాల్సిందేనని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఇలా చేయడం ద్వారా లోన్ తీసుకునే వారు ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంటుంది. తక్కువ రేట్లు ఎందులో ఉంటే అందులో తీసుకోవచ్చు. ఇటీవలి కాలంలో రిటైల్ లోన్స్ భారీగా పెరిగిన క్రమంలో ఎన్‌బీఎఫ్‌సీల్లో విధించే వడ్డీ రేట్లు ఒకే విధంగా ఉండేలా చూసేందుకు ఆర్‌బీఐ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే గరిష్ఠ రేట్లు బహిర్గతం చేయాలని ఆదేశించినట్లు స్పష్టమవుతోంది. నాన్ బ్యాంకింగ్ సంస్థలు విధించే రుణాల వడ్డీ రేట్లకు ఆర్‌బీఐ ఎలాంటి సీలింగ్ విధించదు. సాంకేతికంగా చూస్తే వడ్డీ రేట్ల నిర్ణయంలో ఆర్‌బీఐ ప్రమేయం ఉండదు. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలే నిర్ణయిస్తాయి. అయితే, నిబంధనలకు (ఆర్‌బీఐ ఫెయిర్ ప్రాక్టీసెస్ కోడ్‌కి అనుగుణంగా) మించి వడ్డీ రేట్లు పెంచేందుకు ఉండదు. ఎన్‌బీఎఫ్‌సీల్లో ఒకసారి నిర్ణయించిన వడ్డీ రేట్లను మళ్లీ పెంచాలంటే ఆ సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఆమోదం తప్పనిసరిగా ఉండాలి. అలాగే లోన్ తీసుకునే వారి క్రెడిట్ స్కోర్, లోన్ వాల్యూ రేషియో, రుణ దాతల లోన్ తిరిగి చెల్లించే సామర్థ్యం, టెన్యూర్, మార్కెట్, లిక్విడిటీ వంటి పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వడ్డీ రేట్లు, ఛార్జీలను నిర్ణయిస్తుంటారు. పెరుగుతున్న హెూమ్ లోన్ భారం, లోన్ తీసుకునే వారి రుణాలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేయాలి. దీనిపై కొత్త ఆందోళనలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే ఆర్‌బీఐ రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. రిజర్వ్ బ్యాంక్ నేరుగా రుణ రేట్లను నియంత్రించనప్పటికీ ఎన్‌బీఎఫ్‌సీ రుణ రేట్లలో పారదర్శకతను తీసుకొచ్చేందుకు ఈ కొత్త ఆదేశాలు ఉపయోగపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.


# 5 ఏళ్లలోనే రూ.30 లక్షలు..

ఇన్‌ఫ్రా సెక్టార్‌కి చెందిన ప్రముఖ కంపెనీ తమ షేర్ హెూల్డర్లకు బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఒక షేరు ఉన్నట్లయితే వాటిని పది షేర్లుగా మార్చనుంది. ఈ స్టాక్ స్ప్లిట్‌కి సంబంధించిన రికార్డ్ తేదీని తాజాగా ప్రకటించింది. అంతే కాకుండా ఈ స్టాక్ గత 5 ఏళ్లలో ఏకంగా 3000 శాతం లాభాలు అందించింది. మరి ఆ స్టాక్ గురించి ఇప్పుడే మనం తెలుసుకుందాం.

మౌలిక సదుపాయాల రంగానికి చెందిన ప్రముఖ కంపెనీల్లో ఒకటైన ఆర్‌డీబీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ పవర్ లిమిటెడ్ (%=ఐదీ ×అటతీఖ్రిటీబఖ్తిబతీవ ాూఅ ్ాశీఖ్షవతీ క్ీు%) కంపెనీ బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఇటీవలే కంపెనీ బోర్డ్ డైరెక్టర్లు స్టాక్ స్ప్లిట్ చేసేందుకు ఆమోదం తెలపగా తాజాగా అందుకు సంబంధించిన అర్హులను గుర్తించేందుకు రికార్డ్ తేదీని కంపెనీ వెల్లడించింది. దీంతో ఈ స్టాక్ ఫోకస్‌లోకి వచ్చింది. అంతే కాకుండా ఈ స్టాక్ గత ఐదు సంవత్సరాల్లో బంపర్ రిటర్న్లు ఇందించింది మల్టీబ్యాగర్ స్టాక్స్‌లో ఒకటిగా నిలిచింది. ఈ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకుందాం.

స్టాక్ స్ప్లిట్‌కి సంబంధించిన రికార్డ్ తేదీని తాజాగా ప్రకటించింది ఆర్‌డీబీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ పవర్ కంపెనీ. అర్హులైన వాటాదారులను గుర్తించేందుకు ఫిబ్రవరి 28, 2025ను రికార్డ్ తేదీగా వెల్లడించింది. ఆ తేదీ నాటికి తమ డీమ్యాట్ ఖాతాలో ఆర్‌డీబీ ఇన్‌ఫ్రా కంపెనీ షేర్లు కలిగి ఉన్న వారికి అర్హత లభిస్తుంది. కొద్ది రోజుల క్రితమే కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు 1:10 రేషియోలో స్టాక్ స్ప్లిట్ చేపట్టేందుకు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం రికార్డ్ తేదీ నాటికి 1 షేరు కలిగి ఉన్న వారికి 10 షేర్లు ఖాతాలోకి వస్తాయి.

కోల్‌కతా ప్రధాన కేంద్రం సేవలందిస్తున్న ఈ కంపెనీ దేశవ్యాప్తంగా తమ వ్యాపార విస్తరణ చేపట్టింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, పర్సనల్, ఫైనాన్షియల్ కేపబిలిటీ వంటి రంగాల్లో సేవలందిస్తోంది. న్యూఢిల్లీ, ముంబై, హైదరాబాద్, జైపూర్, జోధ్‌పూర్, బికనేర్, సూరత్, చెన్నై, గువాహటి, మాండ్యా వంటి పట్టణాల్లో ఈ సంస్థకు బలమైన వ్యాపార సామర్థ్యాలను కలిగి ఉంది.



ఈరోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో ఆర్‌డీబీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ పవర్ కంపెనీ షేరు అమ్మకాల ఒత్తిడికి లోనవుతోంది. స్టాక్ మార్కెట్లు ఒడుదొడుకులకు లోనవుతున్న క్రమంలో 1 శాతం స్వల్ప నష్టంతో రూ. 550 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ.612, కనిష్ఠ ధర రూ.116.70 వద్ద ఉన్నాయి. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ.950 కోట్లకుపైగా ఉంది. ఈ స్టాక్ గత ఆరు నెలల్లోనే ఇన్వెస్టర్ల పెట్టుబడిని రెండింతలు చేసింది. 100 శాతం లాభాలు ఇచ్చింది. గడిచిన ఏడాది కాలంలో 274 శాతం పెరిగింది. అలాగే గత 5 సంవత్సరాల కాలంలో ఏకంగా 3042 శాతం పెరిగింది. లక్ష రూపాయలు పెట్టిన వారికి ఏకంగా రూ.31 లక్షలకుపైగా అందించింది.

# ట్యాక్స్ లిమిట్ పెంపు..



2025: కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో సీనియర్ సిటిజన్లకు పలు ప్రయోజనాలు ప్రకటించింది. పొదుపు పెట్టుబడులపై ట్యాక్స్ పరిమితిని రూ.1 లక్షకు పెంచడంతో పాటు పలు కీలక నిర్ణయాలు ఉన్నాయి. దీంతో సీనియర్ల చేతిలో ఎక్కువ డబ్బు మిగలనుంది.

2025: ఈనెల తొలిరోజున ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2025లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక మార్పులను ప్రకటించారు. అందులో అత్యంత కీలకమైనది కొత్త పన్ను విధానంలో ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడం. ఈ నిర్ణయం ప్రజల వినియోగ సామర్థ్యాన్ని, పొదుపును పెంచుతుందని కేంద్రం చెబుతోంది. అలాగే 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఈసారి బడ్జెట్‌లో పలు ప్రయోజనాలు కల్పించారు. వారికి పన్ను ప్రయోజనాలు కల్పించారు. వివిధ అంశాలకు సంబంధించిన పన్ను పరిమితులను పెంచి భారీ ఊరట కల్పించారు.

బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసే సీనియర్ సిటిజన్లకు అదిరే శుభవార్త అందించింది కేంద్రం. డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఆదాయంపై మూలం వద్ద పన్ను రూ.50 వేలు దాటితే 10 శాతంగా ఉండగా దానిని ఈ బడ్జెట్‌లో ఏకంగా రూ.1 లక్షకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ల వంటి గ్యారెంటీ రిటర్న్లు ఇచ్చే పెట్టుబడులు పెట్టే సీనియర్లకు ఈ నిర్ణయం బిగ్ రిలీఫ్ ఇస్తుందని చెప్పవచ్చు.

అలాగే బడ్జెట్ 2025లో అద్దె ఆదాయంపై వార్షిక టీడీఎస్ పరిమితిని సైతం పెంచారు. ప్రస్తుతం అద్దె ఆదాయం రూ.2.40 లక్షలు దాటితే టీడీఎస్ వర్తిస్తుండగా.. దానిని ఒక్కసారిగీ రూ.6 లక్షలకు పెంచారు. దీంతో రిటైర్మెంట్ తర్వాత అద్దె ఆదాయంపై ఆధారపడి జీవిస్తున్న సీనియర్ సిటిజన్లకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పవచ్చు. సాధారణంగా లిమిట్ దాటిన తర్వాత అద్దె చెల్లింపులై టెనెంట్లు 10 శాతం టీడీఎస్ తగ్గించి రెంట్ పే చేస్తారు. ఇప్పుడు రూ.6 లక్షల వరకు పరిమితి ఇవ్వడంతో 10 శాతం ట్యాక్స్ సీనియర్ సిటిజన్ల చేతికి అందనుంది. వారికి ఆర్థిక భరోసా కలగనుంది.

ఫైనాన్స్ బిల్ 2025 పరిధిలోని టీడీఎస్, టీసీఎస్‌లో మార్పులు చేయడం ద్వారా ట్యాక్స్ పేయర్లకు మేలు జరుగుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. విదేశీ విద్య కోసం పంపించే డబ్బులపై టీసీఎస్ ఎత్తివేయడం విద్యార్థుల తల్లిదండ్రులపై భారాన్ని తగ్గిస్తుందని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా విదేశాల్లో చదువుల కోసం పిల్లలకు డబ్బులు పంపించే అవకాశం లభిస్తుందని చెప్పారు. వడ్డీ ఆదాయం, డివిడెండ్ ఆదాయాలపై సీనియర్ సిటిజన్లకు టీడీఎస్ పరిమితిని రెండింతలు చేశారు. రెంటు ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.6 లక్షలకు పెంచారు.

సీనియర్ సిటిజన్లకు అందించిన ముఖ్యమైన ప్రయోజనాల్లో వ్యక్తిగత ఆదాయపు పన్ను సైతం ఉంటుంది. ఆదాయపు పన్ను పరిమితిని కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షలకు పెంచడం సీనియర్ సిటిజన్ ట్యాక్స్ పేయర్లకు భారీ ఊరట కల్పించనుంది. అలాగే నేషనల్ సేవింగ్స్ స్కీమ్ విత్ డ్రాలపైనా ట్యాక్స్ మినహాయింపులు కల్పించారు. ఇది ట్యాక్స్ లయబిలిటీ సమస్య లేకుండా ఎక్కువ ఆదాయం అందుకునేందుకు దోహదపడు తుంది. అలాగే దీర్ఘకాలిక పొదుపును ప్రోత్సహిస్తుంది. ద్రవ్యోల్బణం పెరుగుతున్న తరుణంలో ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడం భారీ ఊరట కల్పిస్తుంది.

> ప్రస్తుతం అద్దె ఆదాయం రూ.2.40 లక్షలు దాటితే టీడీఎస్ వర్తిస్తుండగా.. దానిని ఒక్కసారిగీ రూ.6 లక్షలకు పెంచారు. దీంతో రిటైర్మెంట్ తర్వాత అద్దె ఆదాయంపై ఆధార పడి జీవిస్తున్న సీనియర్ సిటిజన్లకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పవచ్చు. సాధారణంగా లిమిట్ దాటిన తర్వాత అద్దె చెల్లింపులై టెనెంట్లు 10 శాతం టీడీఎస్ తగ్గించి రెంట్ పే చేస్తారు. ఇప్పుడు రూ.6 లక్షల వరకు పరిమితి ఇవ్వడంతో 10 శాతం ట్యాక్స్ సీనియర్ సిటిజన్ల చేతికి అందనుంది.

# అల్లు అర్జున్‌తో పవన్..



టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ ఇంట విషాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఆయన నాన్నమ్మ, నిర్మాత అల్లు అరవింద్ తల్లి, దివంగత హాస్య నటుడు అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ (94) నిన్న కన్నుమూశారు. పలువురు సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించారు. మెగా ఫ్యామిలీలో అందరూ అల్లు నివాసానికి వెళ్లి ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. అయితే వారితో పవన్ కళ్యాణ్, నాగబాబు కనిపించకపోవడం చర్చనీయాంశమైంది.

అల్లు కనకరత్నమ్మ కన్నుమూశారనే వార్త తెలియగానే చిరంజీవి, తన సతీమణి సురేఖతో కలిసి ఉదయాన్నే అల్లు నివాసానికి చేరుకున్నారు. అమ్మమ్మ చివరి చూపు కోసం రామ్ చరణ్ 'పెద్ది' షూటింగ్ ఆపేసి హుటాహుటిన మైసూర్ నుంచి హైదరాబాద్ కి వచ్చారు. సాయి ధరమ్ తేజ్, వరుణ్ తేజ్, వైష్ణవ్ తేజ్ వంటి మెగా హీరోలు కూడా అల్లు అర్జున్ నాన్నమ్మకి నివాళులు అర్పించారు. కానీ పవన్ కళ్యాణ్, నాగబాబు మాత్రం సోషల్ మీడియా వేదికగా ఆమెకు సంతాపం వ్యక్తం చేశారు. అయితే పవన్ కళ్యాణ్ నిన్ననే అల్లు కుటుంబాన్ని పరామర్శించారనే విషయం కాస్త ఆలస్యంగా బయటకు వచ్చింది. పవన్ కళ్యాణ్ ఆదివారం అర్థరాత్రి అల్లు నివాసానికి వచ్చి అల్లు అర్జున్, అల్లు అరవింద్ లను పరామర్శించారు. వైజాగ్ లో నిర్వహించిన 'సేనతో సేనాని' కార్యక్రమం ముగిసిన వెంటనే పవన్ హైదరాబాద్ వచ్చి, నేరుగా బన్నీ నివాసానికి వెళ్లారు. అల్లు కనకరత్నమ్మ మృతికి తన సంతాపాన్ని ప్రకటించారు. బన్నీ, అల్లు అరవింద్ పక్కనే కూర్చొని వారిని ఓదార్చారు. కాసేపు మాట్లాడిన తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయారు. అల్లు అర్జున్ ఇంటికి పవన్ కళ్యాణ్ వెళ్లిన వీడియోలు ప్రస్తుతం, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బన్నీ, అల్లు అరవింద్ లతో జన సేనాని కలిసి ఉన్న ఫోటోలు కూడా నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. గత కొంతకాలంగా మెగా, అల్లు ఫ్యామిలీల మధ్య విబేధాలు వచ్చాయనే రూమర్స్ వినిపిస్తున్న వేళ.. వీరంతా ఒకచోట కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరణం మన నుంచి మనుషుల్ని దూరం చేస్తుందని అంటారు.. అదే మరణం దూరమైన మనుషుల్ని దగ్గర చేస్తుంది అనడానికి ఈ ఫోటోనే సాక్ష్యం అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.



# డైలాగ్ కింగ్ సినీ ప్రస్థానానికి 50 ఏళ్లు.. శ్రీవారిని దర్శించుకున్న సాయికుమార్ ఫ్యామిలీ

డైలాగ్ కింగ్ సాయి కుమార్ ఈ ఏడాదితో ఇండస్ట్రీలో 50 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తి చేసుకోనున్నారు. 1975 లో 'దేవుడు చేసిన పెళ్లి' సినిమాతో బాలనటుడిగా తెరంగేట్రం చేసిన ఆయన, గత ఐదు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సాయి కుమార్ తన కుమారుడు ఆది, కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామి వారిని దర్శించుకు న్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనా యకుల మండపంలో సాయి కుమార్ ఫ్యామిలీకి పండితులు శీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# బాలయ్యని చూస్తే కొట్టాలనిపిస్తుంది





గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతికి 'డాకు మహారాజ్'తో హిట్ అందుకున్న ఆయన ప్రస్తుతం బోయపాటి శ్రీను డైరెక్షన్లో 'అఖండ 2'లో నటిస్తున్నారు. సెప్టెంబర్ 25న రిలీజ్ కావాల్సిన ఈ సినిమాని వాయిదా వేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. అయితే మళ్లీ ఎప్పుడు రిలీజ్ చేసేది వెల్లడించలేదు. దీని తర్వాత ఆయన గోపీచంద్ మలినేనితో, క్రిష్ జాగర్లమూడితో సినిమాలు చేయనున్నారు. ఈ వయసులో కుర్రాళ్ల కంటే వేగంగా సినిమాలు తీస్తోన్న బాలయ్య ఎనర్జీని చూసేస్తే ముచ్చటేస్తుంటుంది. నందమూరి బాలకృష్ణ 50 ఏళ్ల సినీ ప్రస్థానం పూర్తిచేసుకున్న సందర్భంగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆయన్ని ఘనంగా సత్కరించింది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఇటీవల కాలంలో తన బీజీఎంతో బాలయ్య సినిమాలకు ప్రాణం పోస్తున్న తమన్ ఈ కార్యక్రమంలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

'బాలకృష్ణ గారిని చూస్తే నాకు మాటలు రావు. ఆయన్ని ఏదైనా తీసుకుని కొట్టాలనిపిస్తుంది. బాలయ్య సినిమాలంటే మీకు అంత ఎనర్జీ ఎక్కడి నుంచి వస్తుందని చాలామంది నన్ను అడుగుతుంటారు. ఆ విషయం నాక్కూడా తెలియదు. ఆయన సినిమాలకి మ్యూజిక్ చేస్తున్నప్పుడు నా చేతుల్లో కొత్తగా కత్తులు, కర్రలు వచ్చేస్తాయి. అలా ఎందుకు జరుగుతుందో డాక్టర్స్ నా డీఎన్ఏని టెస్ట్ చేయాలి' అని సరదాగా అన్నారు తమన్. 'అఖండ 2' గురించి మాట్లాడుతూ.. ఆ సినిమాతో బాలయ్య బాబు అన్ని రికార్డులు తిరగరాస్తారు. 'అఖండ' కంటే ఎన్నోరెట్లు అద్భుతంగా ఉంటుంది. ఈరోజు బాలయ్య బుక్ రికార్డులు చూస్తున్నారు. త్వరలో రాబోయే 'అఖండ 2'తో ఇండస్ట్రీలో సరికొత్త రికార్డులు చూస్తారు' అంటూ హైప్ పెంచేశారు తమన్. చాలామంది తన కెరీర్‌ని 'అఖండ' బిఫోర్, ఆఫ్టర్ అని అంటున్నారని, తనకి ఇంత పేరు రావడానికి బాలయ్యే కారణమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ... ఎన్ని సినిమాలు చేశామన్నది తప్ప రికార్డుల గురించి నేను పట్టించుకోను. ఎప్పుడూ నాన్నగారి స్ఫూర్తితోనే ఆయన దారిలో వెళ్తుంటా. ఏపీలో ఫిల్మ్ ఇండస్ట్రీని డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది. అక్కడ అద్భుతమైన లొకేషన్లు ఉన్నాయి. కళకి ప్రాంతం, భాషా అన్న భేదం లేదు. తెలుగు సినిమా ఆస్కార్ రేంజ్‌కి వెళ్లింది.

# కాంచన 4'లో రష్మిక.. లారెన్స్ పెద్ద ప్లానింగే



శాండల్‌వుడ్‌లో కెరీర్ స్టార్ట్ చేసి టాలీవుడ్ మీదుగా బాలీవుడ్‌లో పాగా వేసింది కన్నడ బ్యూటీ రష్మిక మందానా . ఇటీవల యానిమల్, పుష్ప 2, ఛావా, కుబేర చిత్రాలతో బ్లాక్‌బస్టర్ హిట్లు అందుకుంది. వచ్చే దీపావళికి 'థామా' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతోంది. ఆయుష్మాన్ ఖురానా హీరోగా తెరకెక్కిన ఈ హారర్ లవ్‌స్టోరీ అక్టోబర్ 21న రిలీజ్ అవుతోంది. ఇటీవలే ఇందులో తడక అనే పాత్రలో నటిస్తోన్న రష్మిక ఫస్ట్ లుక్‌ని మేకర్స్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ని ఆకట్టుకుంది. రష్మిక మరో చిత్రం 'మైసా'లో యోధురాలిగా నటిస్తోంది. ఇందులో రక్తంతో తడిసిన మొహంతో కత్తి పట్టుకుని యాక్షన్ అవతార్‌లో కనిపిస్తోంది. ప్రస్తుతం రష్మిక నటించిన తెలుగు సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్' కూడా విడుదలకు సిద్ధంగానే ఉంది.

తాజాగా రష్మిక మందానా మరో హారర్ మూవీలో నటించనున్నట్లు తెలుస్తోంది. రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తూ తానే స్వయంగా దర్శకత్వం వహిస్తోన్న 'కాంచన' సినిమా ఎం పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఫస్ట్ మూవీ 'ముని'లో లారెన్స్ సరసన వేదిక నటించగా , సెకండ్ మూవీ 'కాంచన'లో లక్ష్మీరాయ్ అందాలు ఆరబోసింది. ఈ మూవీలో సీనియర్ నటుడు శరత్‌కుమార్ హిజ్రాగా నటించడం విశేషం. ఆ తర్వాత లారెన్స్, నిత్యా మీనన్, తాప్సి కలిసి కాంచన 2(తెలుగులో 'గంగ')లో నటించారు. ఆ తర్వాత 2019లో 'కాంచన 3'తో మరో హిట్ అందుకున్నాడు లారెన్స్. ఈ మూవీలో వేదిక, ఓవియా, నిక్కీ తంబోలి, రష్యా నటి రి జావి అలెగ్జాండ్రా కీలక పాత్రల్లో నటించగా లారెన్స్ ద్విపాత్రాభినయం చేశాడు. ప్రస్తుతం రాఘవ లారెన్స్ తన తమ్ముడు ఎల్విన్‌తో కలిసి 'బుల్లెట్టు బండి' అనే మూవీలో నటిస్తున్నాడు. మిస్టరీ, క్రైమ్, యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి తమిళ చిత్రం డైరీ ఫేం దర్శకుడు ఇన్నాసి పాండియన్ దర్శకత్వం వహిస్తున్నారు.

'కాంచన' సిరీస్ సినిమాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన రాఘవ లారెన్స్.. ప్రస్తుతం ' కాంచన 4 ' మూవీ తీసే పనిలో ఉన్నారు. ఇందులోనూ ఆయనే హీరో కాగా.. పూజా హెగ్డే, నోరా ఫతేహి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ చిత్రంలో రష్మిక మందానా కూడా ప్రత్యేక పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై చర్చలు కూడా పూర్తయినట్లు తెలుస్తోంది. 'కాంచన' సిరీస్ చిత్రాలకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. తన చిత్రాలతో లారెన్స్ ఎంతగా భయపెడతాడో.. హీరోయిన్ల గ్లామర్‌పై అంతకుమించి ఫోకస్ పెడతాడు. 'కాంచన 4'లో రష్మికని ఏ మేరకు వినియోగించుకుంటాడోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఇంకెన్ని సర్‌ప్రైజ్‌లు ఉన్నాయ్రా బాబూ



సూపర్‌స్టార్ రజినీకాంత్ ఇటీవల 'కూలీ'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై లోకేష్ కనగరాజ్ డైరెక్షన్లో వచ్చిన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్నా కలెక్షన్లు ఫర్వాలేదనిపించింది. రూ.500 కోట్లకు పైగా కలెక్షన్లతో రజినీ స్టామినా ఏంటో నిరూపించింది. రజినీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో 'జైలర్ 2'లో నటిస్తున్నారు. అంతేకాకుండా 'కల్కి 2898ఏడీ' డైరెక్టర్ నాగ్ అశ్విన్‌తో మరో సినిమా చేయను న్నారని ఇటీవల వార్తలొచ్చాయి. అయితే రజినీకాంత్ ఫోకస్ అంతా ఇప్పుడు 'జైలర్ 2' మీదే ఉంది. గతంలో వచ్చిన 'జైలర్' మూవీకి సీక్వెల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్‌లతో పాటు నందమూరి బాలకృష్ణ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఏపీకి చెందిన పవర్‌ఫుల్ పోలీస్‌గా 10 నిమిషాల పాటు బాలయ్య కనిపించనున్నారట. ఇందుకోసం ఆయన ఏకంగా రూ.22 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు వార్తలొచ్చాయి. 'జైలర్ 2'పై తలైవా ఫ్యాన్స్ భారీ హైప్‌తో ఉన్నారు. ఇందులో వచ్చే ట్విస్టులు, క్యామి యో రోల్స్ గురించ వచ్చే వార్తల గురించి ఆసక్తి కనబరు స్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన న్యూస్ చక్కర్లు కొడుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటి విద్యాబాలన్ కీలక పాత్రలో నటిస్తోందట. దీనిపై మేకర్స్ నుంచి ఎలాంటి అప్‌డేట్ లేకపోయినా న్యూస్ మాత్రం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె ఎలాంటి పాత్రలో నటించబోతుంది అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ న్యూస్ విన్న రజినీ ఫ్యాన్స్ నెల్సన్ దిలీప్‌కుమార్ ఏదో గట్టిగానే ప్లాన్ చేశాడని అంటున్నారు. గతంలో వచ్చిన 'జైలర్' మూవీకి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టిన సంగతి తెలిసిందే. సుమారు రూ.600 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం కోలీవుడ్‌లో హయ్యస్ట్ గ్రాసర్స్‌లో ఒకటిగా నిలిచింది. దీంతో ఈ చిత్రానికి సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని రజినీ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సంబంధించి వచ్చే అప్‌డేట్స్ ఆకట్టుకుంటున్నాయి. రజినీకాంత్ సూపర్‌క్రేజ్, నెల్సన్ దిలీప్ కుమార్ టేకింగ్, అనిరుధ్ మ్యూజిక్, కోలీవుడ్, బాలీవుడ్ స్టార్ల క్యామియోలతో ఈ మూవీ స్థాయి ఎక్కడికో వెళ్లిపోయేలా కనిపిస్తోంది. అయితే 'జైలర్' మాదిరిగానే సీక్వెల్‌తోనూ నెల్సన్ మ్యాజిక్ రిపీట్ చేస్తాడా.. అంచనాల్ని అందుకోగలడా అన్నది చూడాలి.




# తను లేకపోతే 'కలాం' బయోపిక్ లేదు



భారత మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం బయోపిక్ కోసం సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాకు బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆదిపురుష్ తర్వాత విరామం తీసుకున్న ఆయన, ఈసారి తన శ్రద్ధను మొత్తం ఈ ప్రాజెక్ట్‌పైనే కేంద్రీకరించారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఓం రౌత్, కలాం పాత్రలో నటిస్తున్న హీరో ధనుష్ గురించి ప్రశంసలు కురిపించారు. "ధనుష్ తప్ప ఈ పాత్రను ఎవరూ న్యాయంగా చేయలేరు. ప్రతి సన్నివేశంలో కలాం గారే కనిపిస్తారు" అని తెలిపారు. ఈ బయోపిక్‌లో కమర్షియల్ టచ్‌తో పాటు కలాం గారి జీవితం, స్ఫూర్తిదాయక క్షణాలను చూపించనున్నట్టు ఓం రౌత్ వెల్లడించారు. మొత్తానికి గత చేదు అనుభవాలను నుంచి తేరుకున్న ఓం రౌత్ ఎట్టకేలకు తన నెక్స్ట్ ప్రాజెక్టుని లైన్లో పెట్టాడు. మాజీ రాష్ట్రపతి, భారతరత్నం ఏపీజే అబ్దుల్ కలాం బయోపిక్ తీయనున్నట్లు ప్రకటించి అందరితో ఔరా అనిపించాడు.

'కలాం' అనే టైటిల్‌తో తీయబోయే ఈ చిత్రంలో కలాం పాత్రలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించి 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రిలీజ్ చేసిన పోస్టర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్న ఓం రౌత్ 'కలాం' విశేషాలను పంచుకుంటూ హీరో ధనుష్‌పై ప్రశంసలు కురిపించాడు. 'ధనుష్ వర్సలైట్ యాక్టర్. 'కలాం' మూవీకి ఆయన తప్ప మరెవరూ న్యాయం చేయలేరు. కలాం పాత్రలో ఆయన ఒదిగిపోయారు. ప్రతి సీన్‌లోనూ కలాంని గుర్తుకుతెస్తారు. నటనపై ఆయనకున్న అభిమానం అలాంటిది. కలాం బయోపిక్‌లో నటించడానికి ధనుస్ ఒప్పుకోవడం నా అదృష్టం.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,